TELUGU

VOLUME THIRTY NINE

# The Voice of Truth

# సత్యవాణి

## International


దేవుడు ఎక్కడి నుండి వచ్చాడు ! .... పేజీ 22

పరిశుద్ధ యాజకత్వము .... పేజీ 34

ప్రభురాత్రి భోజనము .... పేజీ 53

గ్రద్ద నుండి ఏడు పాఠములు .... పేజీ 86



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం.80, కాకినాడ-533001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# THE VOICE OF TRUTH INTERNATIONAL - 39

**ఒక్క మాట :**

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## STAFF :

| | | |
|---|---|---|
| ***Editors*** | : | Jerry Bates<br>Louis Rushmore |
| ***Layout Editors*** | : | Betty Burton Choate |
| ***Typesetting*** | : | Sharon Printers |
| ***Computer Consultant*** | : | Joshua Gootam |

***Promotion*** : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Wrrren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon

***Associate Editors for Foreign Editions:***

Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry King, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand

The Voice of Truth International is published by Churches of Christ, under the non-profit World Evangelism Foundation, U.S.A.

**వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్**

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada, A.P. - 533 001, India***


Reader's srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## STAFF WRITERS :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Brayant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deflenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Eari Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harries
Ray Hawk
Gorden Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May. Jr.
Bill Mc Farland
Don Mc Whorter
Jane Mc Whorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harver Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**THE CHURCHES OF CHRIST SALUTE YOU (Romans 16:16)**

# THE VOICE OF TRUTH INTERNATIONAL, VOL - 39

## విషయ సూచిక


పేజీ

**దేవుడు :**

నీ దేవుని కలిసికొన్నావా?

దైవత్వము

క్రీస్తు యొక్క అవతారము

దేవుడు ఎక్కడ నుండి వచ్చారు?

పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా పాపము

**యేసుక్రీస్తు :**

పాపుల మిత్రుడు

ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు

యేసు గొప్పవాడు

పరిశుద్ధ యాజకత్వము

దేవుని యొక్క మిత్రుడు

**క్రీస్తు సంఘము – ఆరాధన :**

ఆరాధన యొక్క అర్థము

ఆరాధనలో యేమేమి చేయాలి?

ఒకని ఆరాధన తిరస్కరింపబడవచ్చునా?

ప్రభురాత్రి భోజనము

ఒక మాదిరి ప్రార్థన

**రక్షణ – రక్షణ మార్గము**

నీ వినికిడి యెట్లున్నది?

విశ్వాసము

క్రొత్తనిబంధన బాప్తిస్మము

విశ్వాస వీరుల పట్టిక

క్రైస్తవ్యము నీకేమి చేయగలదు?

ఆత్మానుసారమైన పందెము

**ప్రత్యేకాంశములు :**

భూమిమీద ఏడు గొప్ప సంగతులు

మానవ శరీర నిర్మాణము

గ్రద్దనుండి ఏడు పాఠములు

దయ్యములు

డబ్బు లేకుండానే ధనవంతుడు

పరిపూర్ణ హృదయము

**Editorials :**

Why Have You Forsaken Me?

She hath done what she could

what to great commission means to Me

# Why Have You Forsaken Me?

***Louis Rushmore***

Matthew 27:46 and Mark 15:34 recorded one of Jesus' statements on the cross not long before He died. The account in the Gospel according to Mark reads, ***"And at the ninth hour Jesus cried out with a loud voice, saying 'Eloi, Eloi, lama sabachthani?' which is translated. 'My God, My God, why have You forsaken Me?"*** (NKJV). These words are a quotation of Psalm 22:1, where we find, "My God, My God, why have You forsaken Me? Why are You so far from helping Me, And from the words of My groaning?'' David's Psalm 22 is noted for being Messianic and prophetic about the sufferings of our Savior, Jesus Christ. Through all the adversity described therein, nevertheless, an unfailing confidence in Almighty God concludes Psalm 22.

The questions arise, "Why did Jesus on the cross utter, "My God, My God, why have You forsaken Me?"; "What did Jesus' statement mean?" and "In what sense did God the Father 'forsake' Christ on the cross?" Scripture does not answer these questions for us specifically. Hence, commentators are perplexed and provide varying explanations. Like some similarly difficult biblical passages, it is easier to declare what the passage **does not** mean than it is to confidently affirm what it does mean. As such, for instance, the notion is rejected that the divine side of our Lord separated from the human side, leaving only the abandoned, suffering and confused human on the cross.

Instead, following are some of the best observations from commentators that offer plausible and biblically compatible insight to our Lord's utterance on the cross, ***"My God, My God, why have You forsaken Me?"***

- “Jesus sensed a separation from the Father He had never known, for in becoming sin the Father had to turn judicially from His Son (Rom 3:25-26).” *(Bible Knowledge Commentary)*
- “Jesus had been made sin for us (2 Cor 5:21).” *(Bible Exposition Commentary)*
- “He was bearing the sins of the whole world; the Lord had laid on him. the iniquity of us all; there was no one to comfort him in his heaviness; and the light of God’s countenance was for the time withdrawn from him. He was ‘left’ that he might bear man’s sins in their full and crushing weight, and by bearing save.” *(Pulpit Commentary)*
- “Nothing from Jesus so well illustrates the depth of his suffering of soul as he felt himself regarded as sin though sinless (2 Cor 5:21).” *(Robertson’s Word Pictures in the New Testament)*
- “...solitude or loneliness because God, who cannot look upon sin (Isa. 59:1-2), forsook Jesus (in a sense) as He bore the sin of the world in His death upon the cross. Paul states, ***For he hath made him to be sin for us, who knew no sin; that we might be made the righteousness of God in him”*** (II Cor. 5:21). It is also a prayer of crisis because of the humanity of Jesus and the intense suffering which He was undergoing and because the Sinless One, “who did no sin” (1 Pet. 2:22), was being made a sin offering. (Cook 56)

To my mind, the best explanation of Matthew 27:46 and Mark 15:34 - ***My God, My God, why have You forsaken Me?”*** - is summed up by comparing Isaiah 59:1-2 with 2 Corinthians 5:21. ***“Behold, the Lord’s hand is not shortened, That it cannot save; Nor His ear heavy, That it cannot hear. But your iniquities have separated you from your God; And your sins have hidden His face from you, So that He will not hear” (Isaiah 59:1-2). “For He made Him who knew no sin to be sin for us, that we might become the righteousness of God in Him”*** (2 Corinthians 5:21).

For a time, God the Father was "separated…from" 'hid His face from' and did "not hear" (acknowledge) Jesus Christ on Calvary's cross because our Lord was bearing all the sins of humanity. Our Holy God can have no association with sin. Therefore, while Jesus bore mankind's burden of sin, God the Father could have no fellowship with Him. The agonizing expression of Jesus in Matthew 27:46 highlights the additional torture of a ruptured fellowship with God atop the excruciatingly painful death that He was experiencing. That breach of fellowship was something that the Second Person of the Godhead had never experienced throughout eternity. Likewise, one of the punishments for the ungodly at the end of time is separation from the presence of God (2 Thessalonians 1:9).

Afterward, the fellowship between God the Father and God the Son was restored as Jesus Christ ascended and took His place on ***"the right hand of God"*** (Romans 8:34, Colossians 3:1, Hebrews 10:12; 12:2; 1 Peter 3:22). ***"...Jesus Christ, who has gone into heaven and is at the right hand of God, angels and authorities and powers having been made subject to Him"*** (1 Peter 3:21-22).

*Bible Exposition Commentary.* CD-ROM. Colorado Springs: Chariot Victor Publishing, 1989. *Bible Knowledge Commentary*. CD-ROM. Colorado Springs: Cook Communications Ministries, 2000.

Cook, Wirt. "Prayers of Christ on the Cross." *Living In Trust.* Curtis A. Cates, ed. Memphis: Memphis School of Preaching, 1993, 51-63.

*Pulpit Commentary*, CD-ROM. Seattle: Biblesoft, 2006.

Robertson's Word Pictures in the New Testament. CD-ROM. Seattle: Biblesoft, 2006.

## She Has Done What She Could

***Jerry Bates***

One of the greatest examples of giving is found in three of the Gospel accounts (Matthew 26:6-13; Mark 14:39; John 12:1- 8). These accounts concern Mary, the sister of Lazarus (John 11:2), while Jesus was eating in the house of Simon, who was a leper. Mary entered the home and anointed both the head and the feet of Jesus with fragrant oil. Picture this episode. Mary came walking into the room carrying a beautiful alabaster jar of expensive perfume. Alabaster was a costly white marble imported from the western part of Egypt. The ointment was a very expensive liquid known for its smell, probably something like perfume. The disciples became indignant over this "waste," at least in their opinion. Probably led by Judas, they complained that the ointment should have been sold and given to the poor. Jesus, on the other hand, commended her actions. ***"She has done what she could. She has come beforehand to anoint My body for burial"*** (Mark 14:8). If Mary had done this to the dead body of Jesus, likely no one would have complained about her actions. Jesus said she simply anointed His body before His death, which would occur very soon. What I want to emphasize is the short sentence, ***"She has done what she could."*** Hopefully, that statement could be said of all of us.

This statement suggests that Christianity is a religion of doing things. It is not something one gets, but something one does. James said to ***"be doers of the word, and not hearers only, deceiving your own selves"*** (James 1:22). We are only deceiving ourselves if we think that knowing the Word of God is good enough. It must translate into action.

Jesus' commendation also implies that we should always do our best for God. Doesn't God deserve our best? Furthermore, we must be willing to give our best **now!** Do not let opportunities to serve God pass by Funerals are attended by multitudes of people, many with hearts that are filled with regret over lost opportunities to express their love or to repair a broken relationship. How many opportunities to do something for God have you let pass by? When the Lord returns, will He find our alabaster boxes of time, talents, energy or possessions still unbroken?

In addition, we need to be willing to simply do what we can? Not everyone can do something great or be a great leader over some worthy project, but that doesn't mean there is nothing we can or should do. Jesus told a parable of a five-talent man and a two-talent man. Each doubled what they had. Even though the five-talent man accomplished much more than the two-talent man, both received the same reward, because each simply did what he could. It is easy to justify our lack of activity by comparing ourselves to others. Since we do not have as much money, time, talents etc. as someone else, we do nothing. Ultimately, the question is not *what* are we doing? Rather, the question is, *"Are we doing what we can?"* That is the standard by which God will judge us. Are we willing to simply do what we can? Someone has written the following poem.

**I am only one, but I am one.**
**I cannot do everything, but I can do something.**
**What I can do, I ought to do.**
**What I ought to do, I will do, so help me God.**

I suppose all companies and sports teams have their "stars." These are people with great natural abilities. Problems sometimes develop because these people realize they are "stars," and they

begin to think that natural ability alone makes them special and worthy of special treatment.

The same is often true spiritually. I have seen a few young people with exceptional speaking ability. It appears as if their potential is almost unlimited. However, their potential is often not realized. They may not finish school, and even if they do, they accomplish little of special notice. Recently, the director of a school of preaching commented on one of his young students that he was not one of the "stars." He was not degrading this student's natural ability. Rather, he was praising his other qualities, such as reliability, willingness to work hard and a desire to simply be the best he can be.

Those qualities are much more important than natural abilities. With those qualities, people with limited natural abilities can accomplish some amazing things. Without those qualities, people who possess great natural abilities will achieve little and certainly never come close to realizing their potential. It is great if you have abundant natural abilities, but natural abilities that are not utilized and developed are worth little. All of us, whether we are blessed with great natural abilities or limited talents, should simply try to be and do the best we can. That is all God expects, and with God's help, any of us might accomplish some amazing things. The greatest need in the church is not eloquence, education or wealth, but the willing spirit that motivates each person to simply do what he can.

***All of us, whether we are blessed with great natural abilities or limited talents, should simply try to be and do the best we can. That is all God expects!***

## What the Great Commission Means to Me

***J.C. Choate***

***"Go ye into all the world, and preach the gospel to every creature. He that believeth and is baptized shall be saved; but he that believeth not shall be damned."*** Our Saviour spoke these words to His apostles just before His ascension into Heaven to take His place at the right hand of God. These men who were gathered around Him had followed Him since His baptism by john in the Jordan River; they were loyal and faithful to Him even though they did not always understand Him. Yet, this command they could understand. Peter had just asked, ***"Lord, wilt thou at this time restore again the kingdom to Israel?"*** The Lord's answer was, ***"Tarry ye In the city of Jerusalem, until ye be endued with power from on high: ...after that the Holy Ghost is come upon you, …ye shall be witnesses unto me both In Jerusalem, and in Judea, and in Samaria, and unto the uttermost part of the earth."***

Christ was speaking to the men who would be the first members of His body, the church, and He was giving them the instructions they were to follow. This command to go into all the world and to preach the good news of the Gospel was not an idle one - it was to be the propelling force that should move God's people not only in the first century but throughout every generation since that time.

In making the statement we have just quoted, Jesus gave two commands: ***the first one is to the church; the second one is lo the world.*** What did He say to the church? "Go and preach." What did He say to the world? "Believe and be baptized." For years, we of the body of Christ have wondered at the blindness of our religious friends when they fail to understand the second command, that

they must believe and be baptized to be saved. However, we have neglected to turn the mirror around and look at ourselves in it. ***Is it any more unforgivable for them to refuse to obey than it is for us?*** As individual Christians, we have complied with the second command, but we have somehow failed to see the importance of the first one to "go and preach this Gospel to others." Are we also blind to the whole truth?

When I think of our attitude toward the Great Commission, I am reminded of the statements Jesus made concerning the man with a beam in his eye who tried to pick the mote from his neighbor's eye. He said, ***"Thou hypocrite!"*** That isn't a very pretty word, is it? Yet, many times, we are no more than pious hypocrites. We can't see that we are failing our Lord even more than is our neighbor who is in religious ignorance and error.

To most of us, the Great Commission is no more than a few words that we believe, ***but not very strongly*****.** We have heard our duty along this line pointed out so many times that our ears have callouses on them about an inch-and-a-half thick, and our hearts are covered by an even thicker shell. Brethren, too many of us just don't much care! We are content to drift along in our little world of indifference and let the rest of mankind go by, unsaved.

I wonder: What will it take, short of that final jolt at the end of the journey, to get us to realize that the direction every "little world of indifference" floats toward is HELL! We can't drift and float into eternal salvation; **we have to paddle like the devil is after us, because he is!** The majority of us have already been caught, and just don't realize it. Brethren, the consequences of failing to preach the Gospel to all the world—-disobedience to the Lord's command-is eternal punishment for every person who is guilty. When will we wake up to the pit that lies before us and all mankind?

However, there is another reason for going into all the world and telling the story of Jesus. Just think for a minute: What would this world be today without the influence of Jesus Christ? What would your own life be without Him? Think what a blessing this one Man-God's Son has been to all those who have accepted Him! Yet, there are millions of people who have never even so much as heard the name of "Jesus." They have not even an inkling of an idea that almost two thousand years ago this Jesus died for their sins. They have never been told of the perfect example after which they can pattern their own lives. They have received none of the blessings that come to all Christians. Just place yourself in their position for a minute. Wouldn't such a life be one of terrible darkness? Well, you as a Christian can turn that darkness into light! It is your responsibility to do everything in your power to see that these people hear the story of Jesus.


Yet, this is more than a responsibility: It is a privilege! Just think: you have a Saviour, He has wiped away your past sins, and He continues to plead with God on your behalf. He has given you full instructions as to how to conduct your life. He has blessed you abundantly with both material and spiritual gifts. He has promised to save you for all eternity, to give you a home with Him and the Father. How much more could a people ask? Yet, all that He wants in return is for you to share this blessing of Christianity with the rest of the world! Can we be true Christians and do any less? I think not. Christ gave everything He had, even His life, for mankind-not only for you and me, but also for those in other lands who have never heard His name. Surely, if He gave all, we can at least share what we have from Him with those who deserve it as much as we do.

***"Go ye therefore and teach all nations..."***

# నీ దేవుని కలిసి కొన్నావా?

## (Have you met your God?)

***- Jack W. Carter***



ఆమోసు గ్రంథములో ఒక వింతైన మాట ఉన్నది. ఆ గ్రంథములో కొంత భాగము ఇశ్రాయేలీయులను గద్దించుటకుపయోగ పడింది. ఈ లోకంలో యున్న వారందరి కంటే, యూదా వారు, ఇశ్రాయేలు వారు దేవుని బాగుగా ఎరిగిన వారై యుండాలి. అయినను ఇశ్రాయేలీయులతో దేవుడు, "ఇశ్రాయేలీయులారా, మీ దేవుని సన్నిధిని కనబడుటకై సిద్ధపడుడి" యని హెచ్చరించారు (ఆమోసు 4:12).

ఆమోసు గ్రంథాన్ని మనం పరిశీలిస్తే, ఇశ్రాయేలీయులు నిజానికి దేవుడెవరో గ్రహించుకోలేదని అర్థం అవుచున్నది. నిజానికి ఆయనే వారిని ఒక జనాంగముగా చేసినా, వారి శత్రువుల చేతినుండి వారిని పదే పదే విడిపించినా, వారు విలాస వంతులై వారాయనను తమ తలంపులలో నుండియే తొలగించినట్లున్నారు.


ఆమోసు గ్రంథం వ్రాయబడే సరికి ఇశ్రాయేలు ప్రజలు గొప్ప సంపదనను భవించుచుండిరి. అయినను ముప్పది సంవత్సరములలోపే అష్షూరు దేశము వారిపై దండెత్తి నాశనము చేసెను. దేవుని గూర్చిన వారి చులకనభావములను బట్టి వారి ఆరాధన కూడా చులకనగా యుండెను. దేవుడు వారిని చూచుటలేదని లేదా చూచినా పట్టించుకోడని తలస్తూ వారు బీదలను దారుణంగా బాధించేవారు. బహిరంగముగా విగ్రహారాధన చేసేవారు, ఆయన కట్టడలను అనుసరింపక బుద్ధిపూర్వకముగా అవిధేయత చూపించేవారు. ఆయనను నిర్లక్ష్యము చేసేసారు.

దేవుని గూర్చి వారేమనుకొనినా, ఆయన లక్షణాలను గూర్చి వారి తలంపులెట్లున్నా, వారి క్రియలలో ఆయన ఆసక్తిని గూర్చి వారేమనుకొనినా, వారిని గూర్చి దేవుడు ఖచ్చితమైన తలంపులను కలిగియుండెను. “నేనెవరినో, ఏమైయున్నానో మీకు తెలుసని మీరనుకొనుచున్నారు గాని, నన్ను నేనే పరిచయం చేసుకోనీయండి” అని ఆయన వారికి చెప్పినట్లున్నది. దేవుని గూర్చి మీకెట్టి తలంపులున్నా, మీరాయనను నిజానికి ఎన్నడు కలిసికోలేదనుట సాధ్యమా?

**- జాక్ వి. కార్టర్**

# దైవత్వము
## (The Godhead)

***- Joshua Gootam***



"దేవుని గూఢాంశములను నీవు తెలిసికొనగలవా? సర్వశక్తుడగు దేవుని గూర్చి నీకు పరిపూర్ణ జ్ఞానము కలుగునా?యని యోబు యొక్క మిత్రుడగు జోఫరు అతని ప్రశ్నించెను (యోబు 11:7). "నిరాక్షేపముగా దైవభక్తిని గూర్చిన మర్మము గొప్పదై యున్నదని'' అపొ. పౌలు వ్రాసాడు (1 తిమోతి 3:16). అంతేకాదు, "ఆహా! దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంత గంభీరము, ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు" అని అతడు ఆశ్చర్యాన్ని వ్యక్తపరచాడు (రోమా 11:33).

దేవుని గూర్చిన మర్మము గొప్పదైయున్నను, మనమాయనను తెలిసికోవాలని దేవుడు కోరుచున్నాడు. “అద్వితీయ సత్యదేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము” అని యేసు ప్రభువు చెప్పారు (యోహాను 17:3). అంటే, నిజదేవుని మనం తెలుసుకొనాలి. ఆయన అద్వితీయ కుమారుడగు యేసుక్రీస్తును మనం తెలుసుకొనాలి. నిజదేవుని తెలుసుకొన్న వారికే నిత్యజీవము అని యేసుప్రభువు యొక్క మాటలలో ఇమిడియున్నది. దేవుడు తన్నుతాను మనకు బయలు పరచుకొన్నారు. గనుక ఆయన మాటలను వినినవారు “మూఢులైనను దానిలో నడుచుచు త్రోవతప్పక యుందురు” (యెషయా 35:8). అందువలన మనం అవివేకులము కాక ప్రభువు యొక్క చిత్తమేమిటో తెలిసికొనాలి (ఎఫెసి 5:17).

దేవుడు అను పదము గ్రీకు భాషలో Theos అను పదమునుండి వచ్చినది. హెబ్రీ భాషలో అది Elohim అను పదమునుండి వచ్చినది. Elohim అనగా ఆరాధనా మూర్తి (a being to be worshipped) అని యర్థము. అయితే Elohim అను మాట ఒకే ఒక్క దేవునికే వాడబడినను, అది బహు వచనమును సూచించును. ఆదికాండము 1:1లో “ఆదియందు దేవుడు (Elohim) భూమ్యాకాశములను సృజించెను” అని వ్రాయబడినను ఇక్కడ Elohim అను బహువచనము హెబ్రీ భాషలో వాడబడినది. దేవుడొక్కడే అయినను Elohim (అనగా దేవుండ్లు అను భావము వచ్చును) బహు వచనము ఎందుకు వినియోగించబడినది? “ఆకాశమందైనను భూమి మీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి. ఆయన నుండి సమస్తమును కలిగెను” (1కొరింథీ 8:6). దేవుడొక్కడే అయినను ఆయన త్రియేక దేవుడు. దైవత్వంలో ముగ్గురు మూర్తులున్నారు. వారందరు ఏకమై యున్నారు. ఆదికాండము మొదటి అధ్యాయములో రెండో వచనములో, “దేవుని ఆత్మ జలములపైన అల్లాడుచుండెను” అని యున్నది. తరువాత ఆదికాండము 1:26లో “దేవుడు – మన స్వరూపమందు, మన పోలిక చొప్పున నరులను చేయుదము” అన్నప్పుడు ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోను, పరిశుద్ధాత్మునితోను సంభాషించుచుండెనని మనం ఎరుగుదుము. దీనిని బట్టి దైవత్వంలో తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు (ముగ్గురు మూర్తులు) ఉన్నారని మనం గ్రహించుకోవచ్చును. ఈ ముగ్గురు మూడు దేవుండ్లు కాదు గాని వారు త్రియేక

దేవుడైయున్నారు. ఈ మర్మము మనకు గ్రాహ్యము కాక పోయినను, యిది బైబిలు బోధించు వాస్తవము.

## తండ్రియైన దేవుడు

"ఆత్మయు ఒక్కడే... ప్రభువు ఒక్కడే... అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే" యని బైబిలు బోధించుచున్నది (ఎఫెసి 4:4). ఈ లోకములో యుండగా యేసు ప్రభువు తాను తండ్రియైన దేవునినని ఎన్నడు చెప్పుకోలేదు. ఆయన జననమును గూర్చి చెబుతూ నిత్యుడగు తండ్రియని ఆయనకు పేరు పెట్టబడునని యెషయా ప్రవచించాడు (యెషయా 9:6). అయితే ఆదిమ హెబ్రీ భాషలో ఆయన నిత్యుడగు తండ్రియని గాక, నిత్యత్వానికి తండ్రియనియున్నది. అంటే యేసు ప్రభువు నిత్యము ఉన్నవాడు. He was Father of eternity. నిత్యము ఉన్నవాడు, నిత్యుడు.

ఈ లోకంలో యున్నప్పుడు యేసు తరుచు ప్రార్థించేవారు. ఆయన "తండ్రీ"యని సంబోధించుచు ప్రార్థించేవారు (యోహాను 17:1). ఆయన ప్రసంగాలలో పరలోకపు తండ్రివైపు ప్రజల మనస్సులను మళ్ళించేవారు. "పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి" (మత్తయి 5:44). "మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు" అని ఆయన బోధించారు (మత్తయి 5:48). ప్రజలు ప్రార్థించునప్పుడు దేవునిని "పరలోక మందున్న మా తండ్రీ" యని సంబోధించాలని ఆయన నేర్పారు (మత్తయి 6:9). బేతనియలో చనిపోయిన లాజరును సమాధిలో నుండి బ్రతికింపక ముందు, "తండ్రీ నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును" అని ఆయన ప్రార్థించారు (యోహాను 11:41-42).

యేసు తన్నుతానే తండ్రీయని సంబోధించుకొనక, తన కంటె వేరైన మూర్తిని అట్లు సంబోధించారు. ఈయనకు జీవన్మరణములపై శక్తియున్నట్లు ఆయన ఎరిగియుండెను. ఆయన తండ్రీయని ఎవరిని సంబోధించారో ఆయనకు పాపములు క్షమించే అధికారమున్నదని కూడ ఆయన ఎరుగును. ఏలయనగా తాను సిలువలో వ్రేలాడుచుండగా, "యేసు - తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక

వీరిని క్షమించుమని" ప్రార్థించారు (లూకా 23:34). అందువలన కుమారుడైన దేవుని నుండి, పరిశుద్ధాత్ముడైన దేవుని నుండి వేరుగా యున్న తండ్రియైన దేవుడున్నారని మనం గ్రహించుకొనవచ్చును.

## కుమారుడైన దేవుడు

"నరులను చేయుదము" అని దేవుడు పలికినప్పుడు తండ్రియైన దేవుడు కుమారుడైన దేవునితో సంభాషించుచుండెనని ఆది.కా. 1:26లో మనం గమనించాము. దేవుని యొక్క అద్భుతమైన సృష్టి అంతయు తండ్రి, కుమారుడైన యేసు ద్వారా జరిగించెను. "సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్న దేదియు ఆయన లేకుండా కలుగలేదు" (యోహాను 1:2-3).

దైవత్వములోని రెండోమూర్తి పాతనిబంధన కాలములోనే పనిచేయుచున్నట్లు మనం చూడగలము. ఆయన ద్వారా సమస్తమును సృజింపబడెను. పాతనిబంధనలో "యెహోవా దూత"యని చెప్పబడే వ్యక్తి యేసే యని అనేకులు భావిస్తారు. (ఆది.కా. 16:7; 22:15; నిర్గమ. 3:2-4). ఆయన అరణ్యములో ప్రయాణించుచున్న ఇశ్రాయేలీయులతో కూడ ఉండెను. వారందరు ఆత్మ సంబంధమైన బండలోనిది త్రాగిరి. ఆ బండ క్రీస్తే యని క్రొత్త నిబంధనలో చెప్పబడియున్నది (1కొరింథీ 10:4).

ఒక విధంగా చూస్తే మానవులందరు దేవుని కుమారులే (లూకా 3:38). అట్లే దేవదూతలు కూడాను (కీర్తన 29:1; యోబు 1:6). అయితే యేసుప్రభువు ఒక్కడే దేవుని ఏకైక కుమారుడు (యోహాను 1:18; కీర్తన 2:4).. భౌతికంగా ఆయన కన్యయైన మరియ గర్భంలో పరిశుద్ధాత్ముని ద్వారా జన్మించెను (లూకా 1:35). అయితే ఆయన ఉనికి మరియకు జన్మించడం ద్వారా ఆరంభము కాలేదు. ఆయన ఆదినుండి యుండెను. ఆయనే ఆదియైయుండెను. "నేనే అల్ఫాయు, ఓమెగయు, మొదటివాడను, కడపటి వాడను, ఆదియు అంతమునైయున్నానని" ఆయన సెలవిచ్చెను (ప్రకటన 22:13). ఆయన మానవుల కంటె, దేవదూతల కంటె ఉన్నతుడు. ఆయన దేవుడు. తండ్రియైన దేవునితోను, పరిశుద్ధాత్ముడైన దేవునితోను సమానుడు.

## పరిశుద్ధాత్ముడైన దేవుడు

సృష్టిలో తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు మాత్రమే గాక, పరిశుద్ధాత్మ దేవుడు కూడా పాల్గొనినట్లు మనం చూడగలము. దేవుని ఆత్మ చీకటి అగాధ జలములపైన కమ్మియుండెనని ఆది. 1:2 చెప్పుచున్నది. పరిశుద్ధాత్ముడు ఇశ్రాయేలీయుల మధ్య నివసించెను. న్యాయాధిపతులను, ప్రవక్తలను ఆయన నడిపించెను (2సమూ. 23:2). అయినను ఇశ్రాయేలీయులు తిరుగుబాటు చేసి ఆయన పరిశుద్ధాత్మను దుఃఖింపజేసిరి (యెషయా 63:10).

యేసుప్రభువు బాప్తిస్మము పొందినప్పుడు పరిశుద్ధాత్మ పావురము వలె ఆయన మీదికి దిగెను (మత్తయి 3:16). పరిశుద్ధాత్మ ఆయనకు కొలత లేకుండా అనుగ్రహించ బడెను (యోహాను 3:34). పరిశుద్ధాత్మునికి సమస్తమును తెలియును (1కొరింథీ 2:11). ఆయన వినును, మాట్లాడును, మన పక్షమున విజ్ఞాపనము చేయును (యోహాను 16:13; రోమా 8:26). ఆయన నిత్యుడు (హెబ్రీ 9:14). ఆయనతో అబద్ధమాడితే దేవునితో అబద్ధమాడినట్లే (అపో.కా. 5:3-4). ఏలయనగా ఆయన దేవుడు. అందువలన మారుమనస్సు పొందిన విశ్వాసి తండ్రి యొక్కయు, కుమారుని యొక్కయు, పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడినది (మత్తయి 28:18-20).

దైవత్వములోని ముగ్గురు మూర్తులు సమానులు. తండ్రియైన దేవుడు సమస్తాధికారము కుమారునికి అప్పగించియున్నారు. ఆయన చిత్తము పరిశుద్ధాత్మ ప్రేరణ వలన లిఖించబడిన క్రొత్త నిబంధన ద్వారా ప్రజలకు తెలియజేయబడు చున్నది. తీర్పునాడు ఆయన సమస్తమైన ఆధిపత్యమును, సమస్తమైన అధికారమును బలమును కొట్టివేసి తన తండ్రియైన దేవునికి రాజ్యమును అప్పగించును; అప్పుడు అంతము వచ్చును (1కొరింథీ 15:24).

బైబిలు బయలుపరచు నిజదేవుని తెలిసికొనుట అత్యవసరం. మనం నిత్యజీవంలో ప్రవేశించాలంటే తండ్రియైన దేవుని గూర్చి, కుమారుడైన యేసుక్రీస్తును గూర్చి తెలిసికొనాలి. యేసుప్రభువు నందు విశ్వాసముంచి, ఆయన చెప్పినట్లు చేయుట ద్వారా దేవుని చిత్తమును తెలిసికొనగలము.

**- జాషువా గూటం**

# క్రీస్తు యొక్క అవతారము
## (The Incarnation

***- Steve Williams***



"క్రీస్తు వారు పరలోకమును వీడి భూమి మీద మానవునిగా జన్మించడమే ఆయన యొక్క అవతారము.

ఆయన దేవుని స్వరూపము గలవాడై యుండియు మానవావతారమెత్తి ఈ లోకమునకు వచ్చారు. యోహాను 1:14 ఆయన అవతారాన్ని చక్కగా వర్ణించు చున్నది. "ఆ వాక్యము శరీరధారియై కృపా సత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను". క్రీస్తు యొక్క మానవావతారము క్రైస్తవ్యము యొక్క ప్రాధమిక సిద్ధాంతము. అది సహవాసము యొక్క పరీక్ష. ఎవడైన క్రీస్తు యొక్క మానవావతారాన్ని అంగీకరించకపోతే అట్టివాడు క్రైస్తవుడు కాజాలడు. క్రీస్తు శరీరధారియై వచ్చెనని యొప్పుకొననివాడు వంచకుడును, క్రీస్తు విరోధియునని చెప్పిన తరువాత అట్టి వానికి క్రైస్తవ సహవాసము నిరాకరించాలని యోహాను చెప్పెను (2యోహాను 7:11).

ఒక్కోసారి లేఖనములలోనే క్రీస్తు యొక్క మానవావతారమును గూర్చి బలంగా గోచరమవుతుంది. ఉదాహరణకు "కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను ఆయన స్త్రీకి జన్మించినందున ఆయన మానవావతార మెత్తారని దాని భావం.

మానవులు మానవులకే జన్మనిస్తారు. యేసు మానవుడు అయితే మానవుడైన ఈ యేసు నిత్యము, ఆది నుండి యున్న దేవుని కుమారుడు. అందువలన యేసుక్రీస్తు కేవలం మానవ మాత్రుడుగాక, ఆయన దేవుని కుమారుడు. మానవావతారమెత్తిన దేవుని కుమారుడు అదే రీతిగా యేసుకొక రక్తమాంసములుగల మానవ శరీరముండెను గనుక, ఆయన అవతారమెత్తిన మూర్తియని గ్రాహ్యమవుచున్నది. (ఎఫెసి 2:15; కొలస్స 1:22; రోమా 8:3; 1పేతురు 3:18; 4:17).

ఆయన అవతారమును గూర్చి కొన్ని లేఖన భాగములు దిగువ నీయబడినవి. "కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గలవానిని అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవిత కాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును ఆయన కూడ రక్తమాంసములలో పాలిఆవాడాయెను" (హెబ్రీ 2:14).

"ఆయన సశరీరుడుగా ప్రత్యక్షమాయెను" (1తిమోతి 3:16). "యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని యే ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; యే ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు" (1యోహాను 4:2). "ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదు గాని, మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను" (ఫిలిప్పీ 2:6-8).

**- స్టీవ్ విలియమ్స్**

# దేవుడు ఎక్కడ నుండి వచ్చారు?
## (Where did God come from?)

***- Bert Thompson***

పై ప్రశ్నను సహృదయం కలిగిన వారు తరచు అడుగుదురు. అది యువకుల మనస్సులో తరచు ఉద్భవిస్తుయుంటాది. కొన్ని సందర్భాల్లో ఈ ప్రశ్నను అడుగుతారు. అయితే ఈ విశ్వము, పదార్థము ఎక్కడ నుండి ఉద్భవించిందని వారిని ప్రశ్నిస్తే దానికి వారు జవాబీయక మౌనులై యుంటారు. "దేవుడెక్కడి నుండి వచ్చాడో చెబితే, పదార్థము, శక్తి ఎక్కడి నుండి వచ్చాయో మేమును ఖచ్చితంగా చెప్పుదుమని వారంటారు. "క్రైస్తవులు దేవుని ఆరంభాన్ని గూర్చి చెప్పలేరు. అందువలన పదార్థము యొక్క ఆరంభాన్ని గూర్చి చెప్పలేరు అందువలన పదార్థము యొక్క ఆరంభాన్ని గూర్చి నేను జవాబీయనక్కర్లేదని" నాస్తికుడు తలస్తాడు. అయితే అట్టి ఆలోచన సరికాదు.

మొదటిగా, నిర్దేవుడు పదార్థమును శక్తిని దేవునితో పోల్చుచున్నాడు. పదార్థము, శక్తి యొక్క ఆరంభము నిరూపించబడినవి. దేవుడైతే ఆరంభము లేనివాడు. అందువలన అనిత్యాన్ని నిత్యత్వంతో అతడు పోల్చుచున్నాడు. అది అసాధ్యం, అవివేకం. ఆరంభాన్ని గూర్చి అట్లు పోల్చడం అర్థరహితం. రెండవదిగా, నిర్దేవుడు తన పొరపాటు ఫలితంగా వేదాంత పరంగా భావరహిత ప్రశ్నను లేవనెత్తాడు. అంటే అర్థం లేని ప్రశ్నకు జవాబీయలేము ఏలయనగా అతని ప్రశ్నలో అర్థం లేదు.

దేవుడు ఎక్కడ నుండి వచ్చాడు? అని నిర్దేవుడు అడిగాడు. అంటే దేవుడు ఏదో ఒక చోట నుండి వచ్చాడు. గనుక ఆయనకు ఆరంభం వున్నదని అతని ఉద్దేశ్యం. కాని నిర్వచనాత్మకంగా దేవుడు నిత్యుడు. ఆయనకు ఆది లేదు. నిత్యునికి ఆరంభం లేదు. గనుకనే ఆయన నిత్యుడు. నిర్దేవుడు ఆమోదయోగ్యము కాని తారతమ్యాన్ని (నిత్యం Vs అనిత్యం) అతడు లేవనెత్తినందున పొరబడ్డాడు. అంతేకాదు. నిత్యత్వం గల వ్యక్తికి (దేవునికి) ఆరంభం వున్నదని తలచుటలో కూడా పొరబడ్డాడు. దేవుడు ఎక్కడ నుండీ రాలేదు. ఎక్కడికీ వెళ్లుటలేదు. ఏలయనగా ఆయన ఆద్యంతం లేనివాడు.

**- బెర్ట్ తామ్సన్**

# పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా పాపము
## (Sin against the Holy Spirit)

***- Paul Simon***

"కాబట్టి నేను మీతో చెప్పునదేమనగా – మనుష్యులు చేయు ప్రతి పాపమును దూషణయు వారికి క్షమింపబడును గాని ఆత్మ విషయమైన దూషణకు పాపక్షమాపణ లేదు. మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదు గాని పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడు వానికి ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణ లేదు" (మత్తయి 12:31–32; మార్కు 3:28–29; లూకా 12:10).

**క్షమింపబడరాని పాపము యేమిటి?** పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడుట పరిశుద్ధాత్మని సాక్ష్యమునకు నిరాకరించుటయే. అవిశ్వాసము వలన పాక్షికముగా గాని, సంపూర్తిగా గాని, ఉదాసీనత వలన గాని పరిశుద్ధాత్ముని వర్తమానమును ఒకడు మరణించు వరకు నిరాకరించుటయే.

దేవుడు ఆదాము హవ్వలతో నేరుగా మాటలాడారు. వారికి ఆయన తన చిత్తమును తెలియజేసారు (ఆది.కా. 3:1–15). వారు పాపము చేసి దేవుని చట్టాన్ని ఉల్లంఘించారు. గనుక వారిని పాపము నుండి రక్షించే వేరొక చట్ట విధానాన్ని ఆయన వారికనుగ్రహించారు. ఏలయనగా పాపియైన మానవుడు దేవుని ముఖమును చూడలేడు. తదుపరి దేవుడు ప్రవక్తలను పంపించి తన చిత్తాన్ని వారికి తెలియజేసారు. "నేను నా కుమారుని పంపించెదను. వారు తప్పక ఆయన మాటలను విందురు" అని దేవుడు తలంచారు గాని వారాయనను నిరాకరించి ఆయనను సిలువ వేసి చంపారు. గనుక దేవుడు పరిశుద్ధాత్మను పంపి లిఖిత పూర్వక క్రొత్తనిబంధనను అనుగ్రహించారు. వాని ద్వారా ప్రజలు రక్షింపబడునట్లు పరిశుద్ధాత్మ ప్రేరణచే అది లిఖింపజేయబడినది. ఈ లిఖితపూర్వక ఆత్మావేశ చట్టమును మరణము

సంభవించు నంత వరకు మనము నిరాకరించిన యెడల, మనము క్షమార్హము కాని పాపము చేసిన వారమగుదుము. అంతయును నిరాకరించిన వారమగుదుము. "మనము సత్యమును గూర్చి అనుభవ జ్ఞానము పొందిన తరువాత బుద్ధి పూర్వకముగా పాపము చేసిన యెడల పాపముకు బలియిక ఉండదు గాని న్యాయ తీర్పునకు భయముతో ఎదురు చూచుటయు విరోధులను దహించబోవు తీక్షణమైన అగ్నియు ఇకను ఉండును" (హెబ్రీ 10:26).

మనము బుద్ధిపూర్వకముగా పాపము చేసిన యెడల అట్టి పాపముకు క్షమాపణ యుండదు అని కొందరు తలంతురు. మరి కొందరు యేసు చేసిన అద్భుతములు అపవాది శక్తి వలన చేసారని చెబితే అట్టి పాపమునకు క్షమాపణ యుండదు అని కొందరు తలంచుదురు. యేసు అద్భుతములు చేయుసరికి పరిశుద్ధాత్ముడు ఇంకను భూమిపైకి దావీదు, తన పనిని ప్రారంభించలేదు. ఈ ప్రజలు క్షమాపణనొందని పాపము చేసారని యేసు చెప్పలేదుగాని మీరు నా సాక్ష్యమును నిరాకరించిన యెడల మీకు మరొక తరుణముండదు అని చెప్పారు. నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుటకు పరిశు ద్ధాత్ముడు త్వరలో రాబోవుచున్నాడు. మీరాయనను నిరాకరించిన యెడల మీకిక తరుణముండదు.

నరహత్య క్షమింపబడరాని పాపము అని కొందరు తలంచెదరు గాని పెంతెకోస్తు దినమున క్రీస్తును చంపిన 3000 మంది రక్షించబడ్డారు. ప్రభువు వారిని తన సంఘముతో చేర్చుకొన్నారు (అపొ.కా. 2:47).

నీవు క్రొత్తనిబంధనను నిరాకరించినప్పుడు పరిశుద్ధాత్మ వాక్యమును నిరాకరించు చున్నావు (యోహాను 14:26; 15:26-27; 16:7-14). యోహాను అదే పాపమును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు. "తన సహోదరుడు మరణకరము కాని పాపము చేయగా ఎవడైనను చూచిన యెడల అతడు వేడుకొనును; అతని బట్టి దేవుడు మరణకరము కాని పాపము చేసిన వారికి జీవము దయచేయును. మరణకరమైన పాపము కలదు అట్టిదాని గూర్చి వేడుకొనవలెనని నేను చెప్పుటలేదు" (1 యోహాను 5:16).

క్షమింపరాని పాపమొకటి కలదని యేసు చెప్పెను. అదే యిది అని యోహాను చెప్పుచున్నాడు. మరణకరమైన పాపము అనగా మరణము సంభవించునంత వరకు పాపము చేయుట. అతనిలో మారుమనస్సు యేమీ లేదు గనుక అతనికి క్షమాపణ లేదు. మరణించిన తరువాత మారుమనస్సు పొందలేడు గనుక వానికి ఈ లోకములోను, రాబోవు లోకములోను క్షమాపణ లేదు.

మనము మారుమనస్సు పొంది క్షమాపణను వేడుకొనిన యెడల దేవుడు ఏ పాపమునైనను క్షమించును. "అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును" (1యోహాను 1:7). దేవుని వాక్యమునకు అవిధేయత చూపించు పాపమును క్రీస్తు రక్తము శుద్ధిచేయును.

ఒకడు మారుమనస్సు పొందలేనంతగా పాపములో జీవించుచుండవచ్చును. "ఒకసారి వెలిగింపబడి పరలోక సంబంధమైన వరమును రుచిచూచి పరిశుద్ధాత్మలో పాలివారై దేవుని దీవెన వాక్యమును రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించిన తరువాత తప్పిపోయిన వారు తమ విషయములో దేవుని కుమారుని మరల సిలువ వేయుచు బాహాటముగా ఆయనను అవమానపరచుచున్నారు గనుక మారుమనస్సు పొందునట్లు అట్టి వారిని మరల నూతనపరచుట అసాధ్యము" (హెబ్రీ 6:5-6). ఒకడు దేవుని వాక్యమును నిరాకరించునప్పుడెల్లా తన హృదయమును కఠినపరచుకొనును. (2థెస్స. 2:8-12). నీవు పరిశుద్ధాత్మ ఆజ్ఞలకు లోబడుటకు నిరాకరించుట ద్వారా క్షమింపబడరాని పాపము చేయుదువు. నీవు సువార్తకు లోబడకుండా, క్రైస్తవుడవు కాకుండా మరణించిన యెడల క్షమింపబడని పాపములతోనే మరణింతువు. పరిశుద్ధాత్మకు వ్యతిరేకముగా క్షమింపరాని పాపము చేసినవాడవు.

**- పాల్ సైమన్**

# పాపుల మిత్రుడు
## (A Friend of Sinners)

***- Royce Frederick***



"ఒకప్పుడు సమస్తమైన సుకరులును పాపులును ఆయన బోధ వినుటకు ఆయన దగ్గరకు వచ్చుచుండగా పరిసయ్యులును, శాస్త్రులును అది చూచి–ఇతడు పాపులను చేర్చుకొని వారితో భోజనము చేయుచున్నాడని సణిగారు" (లూకా 5:1–2). ఆయన "పాపుల మిత్రుడని" ఆయన శత్రువులన్నారు (మత్తయి 11:19). ఆయన నిమ్నజాతి వారితో సహవాసము చేయుచున్నాడు గనుక ఆయన తక్కువ జాతివాడేయని వారి యభిప్రాయము.

నిజానికి వారాయనను సిగ్గుపరచదలచారు, గాని వారి మాటలు ఆయనకు అభినందనలే. అంటరానివారితో యేసు స్నేహము చేసినప్పుడు ఆయన ఎంత గొప్పవాడో తేటతెల్లమగుచున్నది.

**ఆయన అహంభావము గలవాడు కాదు, స్వార్థపరుడు కాదు :** దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ఈ లోక ఘనులతోను, ఉన్నత స్థితిలో నున్న వారితోను నివసించి, సహవసించే హక్కు తప్పక కలిగియుండెను. అయితే ఆయన మనందరినీ రక్షించే నిమిత్తము తన పరలోక గృహమును వీడి వచ్చారు. ఆయన ఉన్నతుల కొరకే కాదు, దీనుల కొరకును వచ్చారు (మత్తయి 20:28; 2పేతురు 3:9; మార్కు 16:15-16). ఆయన నీ యొక్కయు, నా యొక్కయు మిత్రుడగుటకు యేమీ శంకించరు (హెబ్రీ 2:11) “ఆయన మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆయన ఆకారమందు మనుష్యునిగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్ను తానే తగ్గించుకొనెను” (ఫిలిప్పీ 2:7-8).

**యేసుక్రీస్తు అత్యంత ఉన్నత విలువలు కలిగినవాడు:** రూపు రేఖలను బట్టి ఆయన నీ విలువను ఎంచరు. నీ ఆస్థిని బట్టిగాని, సమాజంలో నీ స్థాయిని బట్టి గాని నీ ఘనతను ఎంచరు. యేసుక్రీస్తు ద్వారా తండ్రియైన దేవుడు సమస్తమును సృజించారు. అంటే ఆయన నిన్ను కూడా సృజించారు (యోహాను 1:1-3; కొలస్స 1:16). ఆయనకు నీవు విలువైన వాడవు. ఆయన నిన్ను దేవుని స్వరూపమందు చేసారు.

**యేసుక్రీస్తు నిన్ను రక్షించగోరుచున్నారు :** నశించిన దానిని వెదకి రక్షించుటకు ఆయన ఈ లోకమునకు వచ్చారు (లూకా 19:10). మన పాపములు దేవునినుండి మనలను వేరుచేసాయి (యెషయా 59:2). అవి క్షమింపబడకపోతే దేవుని నుండి మనము నిత్యము వేరైపోతాము (యోహాను 5:28-29; మత్తయి 25:46; రోమా 6:23). దేవునితో సహవాసము కలిగియుండాలంటే మన పాపములను యేసుచే నిర్మూలించు కోవాలి (రోమా 3:23-26; 6:3-4, 17-18). “తన స్నేహితుల కొరకు తన ప్రాణము పెట్టువాని కంటె ఎక్కువైన ప్రేమ గలవాడెవడును లేడు” (యోహాను 15:13).

**యేసు నిన్ను రక్షింపగోరుచున్నారు :** ఆయన నుండి తప్పిపోయిన క్రైస్తవులకును ఆయన ఇట్లు చెప్పుచున్నారు. “ఇదిగో నేను తలుపు నొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును నాతో అతడును భోజనము చేయుదుము” (ప్రకటన 3:20).

**నీవు వచ్చి ఆయనతో నిత్యము జీవించాలని యేసు కోరుచున్నారు :** ఆయన ఇట్లు చెప్పారు – “నా తండ్రియింట అనేక నివాసములు కలవు. లేని యెడల మీతో చెప్పుదును. మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్దనుండుటకు మిమ్మును తీసికొనిపోవుదును” (యోహాను 14:1–2). “నా తండ్రి చేత ఆశీర్వదింపబడిన వారలారా, రండి, లోకము పుట్టినది మొదలుకొని మీ కొరకు సిద్ధపరచబడిన రాజ్యమును స్వతంత్రించుకొనుడి” యని ఆయన మనకు స్వాగతము పలుకగోరుచున్నారు (మత్తయి25:34).

**యేసు నిన్ను ఘనపరచగోరుచున్నారు :** ఈ లోకపు దూషణలు తిరస్కారములు ఎన్నదగినవి కావు. పరలోక ప్రకాశము దగ్గర అవి కేవలము తాత్కాలికం (రోమా 8:18; 2కొరింథీ 4:16; 5:1). ఆయన సువార్తను విని దానికి లోబడిన వారికి యేసు గొప్ప ఘనతనీయ సిద్ధపడియున్నారు. “నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనమందు కూర్చుండియున్న ప్రకారము జయించు వానిని నాతో కూడా నా సింహాసనమందు కూర్చుండనిచ్చెదను” (ప్రకటన 3:21).

యేసు నిజముగా పాపుల మిత్రుడే! అంటే ఆయన నీ యొక్కయు, నా యొక్కయు మిత్రుడే!!

**- రోయస్ ఫ్రెడరిక్**

# ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదురు

## (Call His name Emmanuel)

***- Lewis G. Hale***



"దేవుని దూత యోసేపుతో, "ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును. తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టుదువనెను". ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు ఇమ్మానుయేలను పేరు పెట్టుదువనెను" (మత్తయి 1:21-22).


**బ్రహ్మాండమైన విస్ఫోటమా?:** విజ్ఞాన శాస్త్ర ప్రకారము "శూన్యము నుండి శూన్యము వచ్చును" (Nothing comes from Nothing). అయినను శాస్త్రజ్ఞులనేకులు ఈ బ్రహ్మాండమైన విస్ఫోట సిద్ధాంతమును అంగీకరించియున్నారు. ఒకప్పుడు యేదీ లేదని దానిని అంగీకరిస్తారు. పెద్ద శూన్యము! అయితే ఒక బ్రహ్మాండమైన విస్ఫోటము కలుగగా ప్రస్తుతమున్న లోకమంతయు కలిగెను. ఆదిలో శూన్యము నుండి అంతయు సంభవించెను. కాలము గడచుకొలది అది ఒక ఆకారాన్ని విజ్ఞానాన్ని సంపాదించు

కొనెను. ఇదంతా యేమీలేకుండా తనంతట తానే కలిగెను! గాని యిదంతయు సర్వజ్ఞానియైన దేవుని సృష్టియేయని నమ్మితే మనల్ని బుద్ధిహీనులుగా చూతురు!

**దేవుడు బయలు పరచుకొన్నారు :** దేవుడు సృష్టిలో తన్ను తాను బయలు పరచుకొన్నారు. తాను సృజించిన వారి నుండి ఆయన యేమి కోరుచున్నారో ఆయన తెలియజేసియున్నారు. మొదట్లో ఆయనే స్వయంగా మాటలాడేవారు. మోషే కాలములో ఆయన లిఖితపూర్వకముగా తన చిత్తాన్ని బయలుపర్చారు. యిది ప్రవక్తల కాలములో కూడ కొత్తనిబంధన వ్రాయబడే వరకు కొనసాగింది. ఈ లిఖితపూర్వక బయల్పాటే బైబిలు గ్రంథము.


**కుమారుని ద్వారా బయలు పరచారు:** కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని మానవ రూపములో ఈ లోకానికి పంపారు. కుమారుడే దేవుని యొక్క బయల్పాటు. నన్ను చూచిన వాడు తండ్రిని చూచియున్నాడని యేసు చెప్పారు. యేసులో దేవుడు మనతో యున్నారు గనుక ఆయన ఇమ్మానుయేలని పిలువబడ్డారు (మత్తయి 1:23). ఆయన దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడై ఇప్పుడు పాలించు చున్నారు. అయినను ఆశ్చర్యంగా ఆయన క్రైస్తవుని హృదయములో జీవించుచున్నారు.

**- లూయిస్ జి. హేల్**



# యేసు గొప్పవాడు
## (Jesus is Greater)

***- Roger Campbell***



మానవ జాతి అనేక గొప్ప సంగతులను సాధించినది. ఐగుప్తులో పిరమిడ్లు, టెలిఫోన్, టెలివిజన్, ఇంటర్నెట్, చంద్రయానం వగయిరాలు కొన్ని ఉదాహరణలు. ఇటువంటివి ఎన్నో ఎన్నో గొప్ప సంగతులు మానవ జాతి సాధించినది. అయితే మానవ జాతి అంతటికీ గొప్పగా నిలిచే ఒకే ఒక వ్యక్తి ఉన్నారు. ఆయనే యేసుక్రీస్తు. ఆయన ఎందుకు గొప్పవాడో కొన్ని సంగతులు గమనించుదాం:

**యేసు దేవాలయము కంటే గొప్పవాడు :** పరిశుద్ధ పట్టణమైన యెరూషలేములో యున్న దేవాలయము అతి పరిశుద్ధమైనదని యూదులు భావించేవారు. కానాను వారికి అతి పరిశుద్ధమైన ప్రదేశము. అయినను మన ప్రభువు తన్ను గూర్చి చెబుతు ఇదిగో "దేవాలయముకంటె గొప్పవాడిక్కడ ఉన్నాడని" యూదులకు తెలియజేసారు. (మత్తయి 12:6)

**యేసు యోనా కంటే గొప్పవాడు :** యోనా దేవుని ప్రవక్త. అతని యొక్క ప్రకటన వలన నీనెవె పట్టణమంతా మారుమనస్సు పొందారు. యెహోవా తట్టు తిరిగారు. "నీనెవె వారు యోనా యొక్క ప్రకటన విని మారుమనస్సు పొందిరి గనుక, విమర్శ సమయమున నీనెవె వారు ఈ తరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేయుదురు. ఇదిగో యోనా కంటే గొప్పవాడిక్కడ ఉన్నాడు" (మత్తయి 12:41) అని ఆయన చెప్పెను.

**యేసు సొలొమోను కంటె గొప్పవాడు :** సొలొమోను తనకున్న జ్ఞానమును బట్టి, ఐశ్వర్యము, ఘనతను బట్టి, తాను నిర్మించిన దేవాలయమును బట్టి ఘనుడుగా ఎంచబడేవాడు. అయినను అతడు క్రీస్తు దగ్గర ఎందుకు పనికిరాడు. యేసు ఇట్లు చెప్పారు – "విమర్శ సమయమున దక్షిణ దేశపు రాణి యీతరము వారితో నిలువబడి వారి మీద నేరస్థాపన చేయును; ఆమె సొలొమోను జ్ఞానము వినుటకు భూమ్యంతరముల నుండి వచ్చెను; ఇదిగో సొలొమోను కంటె గొప్పవాడిక్కడ ఉన్నాడు" (మత్తయి 12:42)

**యేసు యాకోబు కంటే గొప్పవాడు :** సమరయ స్త్రీ యొకతె యేసుతో, "తానును తన కుమాళ్లును, పశువులును యీ బావి నీళ్లు త్రాగి మాకిచ్చిన మన తండ్రియైన యాకోబు కంటే నీవు గొప్పవాడవా?" అని అడుగగా యేసు "ఈ నీళ్లు త్రాగు ప్రతివాడును మరల దప్పిగొనును; నేనిచ్చు నీళ్లు త్రాగు వాడెప్పుడును దప్పిగొనడు; నేను వానికిచ్చు నీళ్లు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండునని ఆమెతో చెప్పెను" (యోహాను 4:12–14). భూమిలో దేవుడు పెట్టిన నీళ్లను మాత్రమే యాకోబు తోడుకొనెను. యేసు సమస్తమును సృజించారు. భూమిలో నీళ్లను సయితముఉంచినవాడు ఆయనే. ఆయన "జీవజలమును" ఈయగలడు (యోహాను 4:10). ఆయన ఇశ్రాయేలీయులందరికి తండ్రియైన యాకోబుకంటే గొప్పవాడు!

**యేసు అబ్రాహాము కంటే గొప్పవాడు :** యూదులు యేసుతో, "మన తండ్రియైన అబ్రాహాము చనిపోయెను గదా, నీవతని కంటే గొప్పవాడవా?" యని ప్రశ్నించిరి (యోహాను 8:53). "యేసు అబ్రాహాము పుట్టక మునుపే నేనున్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (యోహాను 8:58). యేసు నిత్యుడైన దేవుడు

(యోహాను 1:1). అవును ఆయన విశ్వాసులకు తండ్రియైన అబ్రాహాము కంటే గొప్పవాడు!

**పరలోకములో యున్న దేవదూతల సంగతియేమిటి?** ఆయన వారికంటే గొప్పవాడా? (హెబ్రీ 1:4-14), అవును గొప్పవాడే. ఆయన పాతనిబంధనలో యున్న యాజకుల కంటే గొప్పవాడు (హెబ్రీ 7:25-27). మన కాలమందున్న గొప్ప నాయకుల సంగతియేమిటి? యేసు ఒక్కడు మాత్రమే ఈ లోకములో పాపము లేకుండా జీవించారు (1పేతురు 2:21-22). అందువలన ఆయన గొప్పవాడు. మనం అనుసరింపదగిన పరిపూర్ణమాదిరి ఆయన ఒక్కరే! మానవులందరికన్నా యేసే గొప్పవాడు. మనం అనేక గొప్ప ప్రదేశములను గూర్చి, ప్రజలను గూర్చి, సాధించబడిన వాటిని గూర్చి చెప్పుకొంటాము. వారందరికంటే, వాటన్నిటికంటే యేసే గొప్పవాడు. "వధింపబడిన గొర్రెపిల్ల (యైన యేసుక్రీస్తు) శక్తియు, ఐశ్వర్యమును, జ్ఞానమును, బలమును, ఘనతయు, మహిమయు స్తోత్రము పొందనర్హుడు" (ప్రకటన 5:12).

**- రోజర్ కేంబెల్**

# పరిశుద్ధ యాజకత్వము
## (The Holy Priesthood)

***- John Thiesen***

ఏదెను వనములో ఆదాము హవ్వలు పాపము చేసిననాటి నుండి దేవుని నుండి మానవుడు వేరు చేయబడ్డాడు. దేవుని యెదుట మన ప్రాతినిధ్యము కొరకై యాజకత్వము అవుసరమాయెను.

**యాజకులు మధ్యవర్తులు :** దేవునికి మానవునికి మధ్యవర్తిత్వము వహించేవాడు యాజకుడు. మానవులకు ప్రాతినిధ్యము వహిస్తూ వారి తరపున బలులనర్పించుట అతని విధి అయివున్నది. ఉదాహరణకు మోషే యొక్క సహోదరుడు అహరోను ఒక యాజకుడు. ఏటేటా, తన కొరకు, ప్రజల కొరకు పాప పరిహారార్ధ బలులు నర్పించుచు, విడిపింపబడే మేక తలమీద తన చేతులుంచి పాపముల నొప్పుకొనేవాడు (లేవీ. 16:21). దేవుడు ఏర్పరచిన వారు తప్ప ఎవడును తన్ను తాను యాజకుడుగా కాలేడు. "మరియు ఎవడును ఈ ఘనత తనకు తానే వహించుకొనడు గాని అహరోను పిలువబడినట్లుగా దేవుని చేత పిలువబడినవాడై యీ ఘనత పొందును" (హెబ్రీ 5:4). యూదులలో అహరోనును అతని సంతతియు మాత్రమే ఈ పని నిమిత్తమై ఏర్పరచబడిన వారు. యితరుల దరపున దేవుని యెదుట ప్రాతినిధ్యము వహించువాడు దయగలవాడైయుండుట ముఖ్యము.

**మెల్కీసెదెకు, యిత్రో యాజకులు :** దేవుడు ఇశ్రాయేలు జనాంగమును ఏర్పరచక ముందు కూడా ఆయనకు యాజకత్వము వహించేవారుండిరి. ఉదాహరణకు మెల్కీసెదెకు, "సర్వోన్నతుని దేవుని యాజకుడని" పిలువబడెను (ఆది. 14:18). అబ్రాహాము రాజులను సంహరించి తిరిగి వచ్చుచున్నప్పుడతడు అబ్రాహామును ఆశీర్వదించెను. ధర్మశాస్త్రమీయబడక ముందున్న కాలములో కూడా మోషే యొక్క 'మామయైన యిత్రో ఒక దహన బలిని బలులను దేవుని కర్పింపగా అహరోనును,

ఇశ్రాయేలీయుల పెద్దలందరును మోషే మామతో దేవుని సన్నిధిని భోజనము చేయవచ్చిరి" (నిర్గమ. 18:12).

**దేవుని నేటి యాజకులు :** నేటి మన ప్రధాన యాజకుడు దేవుని కుమారుడైన యేసుక్రీస్తు. "ఆయన పరలోకమందు మహామహుని సింహాసనమునకు కుడి పార్శ్వమున ఆసీనుడాయెను" (హెబ్రీ 8:1-2). "ఈయన తన ద్వారా దేవుని యొద్దకు వచ్చువారి పక్షమున విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుచున్నాడు గనుక వారిని సంపూర్ణముగా రక్షించుటకు శక్తిమంతుడైయున్నాడు" (హెబ్రీ 7:25), మన పాప పరిహారార్థమై ఆయన తన స్వంత రక్తమునే అర్పించారు. ఆయన సిలువ బలియాగము అన్ని బలులకంటె అత్యంత శ్రేష్ఠమైనది, అవన్నియు ఛాయారూపకములైతే, యిది అసలైన బలి. "ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధపరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులుగా చేయుచున్నాడు" (హెబ్రీ 10:14).

యేసు క్రీస్తు ప్రధాన యాజకుడైయుండగా క్రైస్తవులందరు యాజకులుగా పనిచేయుదురు. వారు "యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలులర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా యుండుటకు పిలువబడిన వారు క్రైస్తవులు" (1 పేతురు 2:5). ఈ ఆత్మ సంబంధమైన బలులలో, మన జిహ్వాఫలమును అర్పించుచు దేవుని స్తుతించుట, యితరులకు మేలు చేయుట, అవుసరములలో యున్న వారిని ఆదుకొనుట (హెబ్రీ 13:15-11) మరియు అందరి కొరకు ప్రార్థనలు విజ్ఞాపనలు చేయుట యుండును (1 తిమోతి 2:1,2).

**- జాన్ థీసన్**

# దేవుని ఒక్క మిత్రుడు
## (The Friend of God)

***- Alfred Meeks***

కల్దీయుల ఊరను పట్టణంలో అబ్రాహాము నివసించెను. అతని తండ్రి పేరు తెరహు. నాహోరు, హారాను అనువారు అతని ఇద్దరి సహోదరులు (ఆది. 11:26). అబ్రాహాము శారాయిని వివాహము చేసికొనెను (ఆది. 20:12).

తెరహు హారానులో తన 205వ సంవత్సరమున మరణించెను. అయితే అబ్రాహాము హారానులో నివసించాలని దేవుడు కోరుకొనలేదు. దేవుడు తెరహుతో సంభాషించినట్లు యేమీ చెప్పబడలేదు. అయితే వారు హారానుకు వెళ్లకముందు దేవుడు అబ్రాహాముతో "నీవు లేచి నీ దేశమునుండియు, నీ బంధువుల యొద్ద నుండియు, నీ తండ్రి యింటి నుండియు బయలుదేరి నేను నీకు చూపించు దేశమునకు వెళ్లుము" అని చెప్పారు. (ఆది. 12:1; అపో.కా. 7:3).

### అబ్రాహాముకు దేవుని వాగ్దానము

దేవుడు మొదట అబ్రాహామును పిలిచినప్పుడు ఆయన అతనికి కొన్ని వాగ్దానములు చేసారు. అవి ఆది. 12:2-3లో రికార్డు చేయబడియున్నవి. అవేవనగా

1. నిన్ను గొప్ప జనముగా చేసెదను.

2. నిన్ను ఆశీర్వదించి నీ నామమును గొప్ప చేయుదును.

3. నిన్ను ఆశీర్వదించు వానిని ఆశీర్వదించెదను.

4. నిన్ను దూషించు వానిని శపించెదను

5. భూమి యొక్క సమస్త వంశములు నీ వలన ఆశీర్వదించబడును.

అబ్రాహాముకు శారాయికి చాలా కాలము వరకు సంతానము కలుగలేదు. గనుక మొదటి ఆశీర్వాదమును ఆఖరి ఆశీర్వాదమును నమ్ముట అబ్రాహాముకు బహుశ కష్టమే. గాని అతడు విశ్వాసముంచెను.

తెరహు చనిపోయిన పిమ్మట "అబ్రాహాము తన భార్య అయిన శారాయిని తన సహోదరుని కుమారుడయిన లోతును, హారానులో తానును, వారును ఆర్జించిన యావదాస్తిని వారు సంపాదించిన సమస్త వారిని తీసికొని కానానను దేశమునకు వచ్చిరి" (ఆది.కా. 12:5).

దేవుడు చెప్పిన మాటలయందు అబ్రాహాము విశ్వాసముంచి ఆయన చెప్పినట్లు చేసెనని గమనించాము. ఊరను పట్టణమును విడిచిపెట్టుమని దేవుడతనికి చెప్పెను. అబ్రాహాము విధేయుడై కానానుకు వెళ్ళెను. దేవుడాజ్ఞ ఇయ్యగా అబ్రాహాము తన క్రియల ద్వారా విధేయత చూపెను. "యెహోవా అబ్రాహాముకు ప్రత్యక్షమై నీ సంతానమునకు ఈ దేశము నిచ్చెదనని చెప్పెను" (ఆది.కా. 12:7) "మరియు నీ సంతానమును భూమి మీదనుండు రేణువులవలె విస్తరింపజేసెదను, ఎట్లనగా ఒకడు భూమిమీద నుండు రేణువులను లెక్కింపగలిగిన యెడల నీ సంతానమును కూడా లెక్కింపవచ్చుననెను" (ఆది.కా. 13:16). మరియొక సందర్భములో "ఆయన అతని వెలుపలికి తీసికొని వచ్చి నీవు ఆకాశము వైపు తేరిచూచి నక్షత్రములను లెక్కించుటకు నీ చేతరైతే లెక్కించుమని చెప్పి నీ సంతానము అలాగగునని చెప్పెను" (ఆది.కా.15:5).

ఈ వాగ్దానము చేసేసరికి అబ్రాహాము, శారాయి కూడా వార్ధక్యములోయుండిరి. వారికి సంతానము కలగలేదు. అయితే "అతడు యెహోవాను నమ్మెను; ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" అని బైబిలు చెప్పుచున్నది. (ఆది.కా. 15:6). దేవుడు తన వాగ్దానమునెట్లు నెరవేర్చునో అబ్రాహాముకు తెలియకపోయినను అతడాయన మాటలయందు నమ్మిక కలిగియుండెను.

అబ్రాహాముకు 97 సంవత్సరములు వచ్చిన తరువాత దేవుడతని పేరును అబ్రాము నుండి అబ్రాహాముకు మార్చెను. శారాయి యొక్క పేరును శారాగా మార్చెను, మరల శారా ఒక కుమారుని కనునని ఆయన వాగ్దానము చేసెను

(ఆది.కా. 17:1, 15-21). ఆయన వాగ్దానము చేసిన తరువాత అనేక సంవత్సరములు గడిచిపోయెను. దేవుడు తన వాగ్దానమును నెరవేర్చెను. ఇస్సాకు వారికి జన్మించెను. ఇస్సాకు జన్మించుసరికి అబ్రాహాముకు 100 సంవత్సరములు, శారాకు 90 సంవత్సరముల వయస్సు. (ఆది.కా. 21:1-5). దేవుడు తన వాగ్దానమును ఎన్నడు మరువడు, అయితే మన మనుకొన్నప్పుడు గాక ఆయన చిత్తమునకు అనుకూలముగా యున్నప్పుడు దేవుడు తన వాగ్దానములను నెరవేర్చును (2 పేతురు 3:9).

## దేవుడు అబ్రాహామును పరిశోధించెను

దేవుడు అబ్రాహాముతో, "నీకు ఒక్కడైయున్న నీ కుమారుని, అనగా నీవు ప్రేమించు ఇస్సాకును తీసికొని మోరియా దేశమునకు వెళ్లి అక్కడ నేను నీతో చెప్పబోవు పర్వతములలో ఒక దాని మీద దహనబలిగా అతని అర్పించుమని చెప్పెను" (ఆది. 22:2).

ఈ విషయంలో అబ్రాహాము దేవుని ఏమాత్రము ప్రశ్నించినట్లు ఎక్కడా చెప్పబడలేదు. దేవుడు చెప్పినట్లు అతడు ఇస్సాకును, ఇద్దరు సేవకులను తీసికొని మోరియా పర్వతము దగ్గరకు ఇస్సాకును బలి అర్పించుటకు వెళ్లెను. ఆ పర్వతము దగ్గరకు వచ్చినప్పుడు ఆ ఇద్దరి సేవకులను కొండ దిగువను ఉంచి, "మీరు గాడిదతో ఇక్కడ ఉండుడి, నేనును అ చిన్నవాడును అక్కడకు వెళ్లి దేవునికి మ్రొక్కి మరల మీ యొద్దకు వచ్చెదమని చెప్పెను" (ఆది. 22:5). ఆ పర్వతము మీద యేమి జరుగునో అబ్రాహాముకు తెలియదు. అయితే దేవుని వాగ్దానములను అతడు బలముగా నమ్మి తానును, తన కుమారుడును ఆ కొండపైనుండి దిగివత్తుమని విశ్వసించెను.

అబ్రాహాము అతని కుమారుడును దేవుడు చెప్పిన స్థలము నొద్దకు చేరుకొనిరి. అబ్రాహాము ఒక బలి పీఠము కట్టి దాని మీద కట్టెలుంచెను. ఇస్సాకును బంధించి అతనిని ఆ బలి పీఠము మీద నుంచెను. తన కుమారుని బలియిచ్చుటకు అబ్రాహాము తన కత్తినెత్తెను. అయితే వెంటనే దేవుడు, "ఆ చిన్నవాని మీద చెయ్యి వెయ్యకుము. అతని నేమియు చేయకుము, నీకు ఒక్కడైయున్న నీ కుమారుని నాకియ్య వెనుతీయ లేదు గనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడు చున్నదనెను" (ఆది. 22:12).

## దేవుని యెడల అబ్రాహాముకున్న విశ్వాసము ఎంత ఎంత బలమైనది?

ఎంత బలమైనదంటే దేవుడు చెప్పినది యావత్తు దానిని అతడు విశ్వసించాడు. ఆయన ఆజ్ఞలను వాగ్దానములను అతడు నమ్మాడు. అతని ఏకైక కుమారుని సయితము దేవునికి బలియిచ్చునంత వరకు అతడు దేవుని బలముగా విశ్వసించెను. అందువలననే హెబ్రీ పత్రిక యిట్లు చెప్పుచున్నది. "అబ్రాహాము శోధింపబడి విశ్వాసమును బట్టి ఇస్సాకును బలిగా అర్పించెను. ఎవడు ఆ వాగ్దానములు సంతోషముతో అంగీకరించెనో, ఇస్సాకు వలననైనది నీ సంతానమనబడును అని యెవనితో చెప్పబడెనో ఆ అబ్రాహాము మృతులను సహితము లేపుటకు దేవుడు శక్తిమంతుడని యెంచినవాడై తన యేక కుమారుని అర్పించి ఉపమాన రూపముగా అతనిని మృతులలో నుండి మరల పొందెను" (హెబ్రీ 11:17-19; రోమా 4:19-22ను కూడా చూడండి).

అబ్రాహాము యొక్క విశ్వాసమును గూర్చి బైబిలులో పలు మారులు చెప్పబడెను. యాకోబు ఇట్లు వ్రాసాడు : "మన పితరుడైన అబ్రాహాము తన కుమారుడైన ఇస్సాకును బలిపీఠము మీద అర్పించినప్పుడు అతడు క్రియల వలన నీతిమంతుడని తీర్పు పొందలేదు. విశ్వాసము అతని క్రియలతో కూడి కార్యసిద్ధి కలుగజేసెననియు క్రియల మూలముగా అతని విశ్వాసము పరిపూర్ణమైనదనియు గ్రహించుచున్నావు గదా! మరియు దేవుని స్నేహిడుతని అతనికి పేరు కలిగెను" (యాకోబు 2:21-23). అబ్రాహాము ద్వారా సమస్త జనాంగములను ఆశీర్వదించెదనని దేవుడు చేసిన వాగ్దానము యేసుక్రీస్తులో నెరవేరెనని పౌలు చెప్తున్నాడు (గలతీ 3:8,14).

మిత్రుడా, దేవుడు చెప్పినది చేయుటకు నీకు సరిపడినంత విశ్వాసమున్నదా? నీ విశ్వాసము వలన పాపముల విషయమై మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందగలవా? (అపొ.కా. 2:38; రోమా 10:10; అపొ.కా. 8:37-38; 1 పేతురు 3:21). బాప్తిస్మము పొంది దేవునికి లోబడుము తదుపరి మరణ పర్యంతము నమ్మకముగా జీవించుము. ఆయన నీకు నిత్యజీవ కిరీటము నిచ్చును. (ప్రకటన 2:10).

**- ఆల్ఫ్రెడ్ మీక్స్**

# ఆరాధన యొక్క అర్థము
## (The Meaning of Worship)

***- J.C. Choate***



బైబిలులో వాడబడిన ఆరాధనయను పదమునకు పరిచర్య చేయుట, స్తుతించుట, ఘనపరచుట పరిశుద్ధతను ఆపాదించుటయని అర్థము. అది అర్థరహితముగా యుండాలంటే ఆరాధనా మూర్తి ఆదేశించిన విధముగా జ్ఞానము గలవాడు ఆయా క్రియలను చేయాలి.

**1. పరిచర్య ద్వారా మనము ఆరాధింతుము :** పరిచర్య అను మాటకు సేవ చేయుట, విధేయత కలిగియుండుట, పనిచేయుట, కొనియాడుట అను భావములున్నవి. దేవుని బిడ్డయైన వాడు సేవకుడని బైబిలు చిత్రీకరించుచున్నది. ప్రభువు అతని యజమాని. పౌలు తానొక దాసుడనని పదే పదే చెప్పుకొన్నాడు.. "యేసుక్రీస్తు దాసుడును, అపొస్తలుడుగా నుండుటకు పిలువబడినవాడునైన పౌలు" అని రోమా 1:1లో తన్ను గూర్చి పరిచయం చేసికొన్నాడు. పేతురు, యాకోబులు

కూడా తమ్మును గూర్చి అట్లే చెప్పుకొన్నారు (2 పేతురు 1:1; యాకోబు 1:1). అట్లనుటలో వారి యొక్క ఉద్దేశ్యం యేమిటి? ఇప్పుడు వారు ప్రభువును సేవించుచున్నామని వారి భావన; తమ సమస్తాన్ని ఆయనకు సమర్పించారు. మనం కూడా అట్లే చేయాలి. పౌలు ఇట్లు హెచ్చరించాడు. "ఇప్పుడు పాపమునుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము. దాని అంతము నిత్యజీవము" (రోమా 6:22).

దేవుడు కోరు సేవ ఎట్టిదో ఎరుగు నిమిత్తము ఇప్పుడు కొన్ని లేఖన భాగములను గమనించుదము: "యూదుల కుట్రల వలన నాకు శోధనలు సంభవించినను, కన్నీళ్లు విడుచుచు పూర్ణమైన వినయ భావముతో నేనేలాగున ప్రభువును సేవించుచుంటినో మీకే తెలియును'' (అపో.కా. 20:19). ''మీకున్న మేలైనది దూషణ పాలుకానియ్యకుడి. దేవుని రాజ్యము భోజనమును పానమును కాదు గాని నీతియు సమాధానమును, పరిశుద్ధాత్మయందలి ఆనందమునైయున్నది. ఈ విషయమునందు క్రీస్తు దాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడైయున్నాడు. కాబట్టి సమాధానమును పరస్పర క్షేమాభివృద్ధియు కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతము" (రోమా 14:16-19). "ఆసక్తి విషయములో మాంద్యులు కాక ఆత్మయందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి" (రోమా 12:11).

మన పరిచర్యను గూర్చి పౌలు ఇట్లు చెప్పుచున్నాడు – "కాబట్టి సహోదరులారా పరివుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొను చున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1). "మనుష్యులకు చేసినట్టు గాక ప్రభువునకు చేసినట్లే యిష్టపూర్వకముగా చేయుడి" (ఎఫెసీ 6:7). తుయతైరలోని సంఘముతో ప్రభువు ఇట్లు చెప్పారు – "నీ క్రియలను, నీ ప్రేమను, నీ విశ్వాసమును పరిచర్యను నీ సహనమును నేనెరుగుదును. నీ మొదటి క్రియలకన్న నీ కడపటి క్రియలు మరి యెక్కువైనవని నేనెరుగుదును" (ప్రకటన 2:19).

ఆరాధన పరిచర్యను గూర్చి తరుచు మనం చెప్పుకొంటాము. యిది కరక్టే, ఏలయనగా మనం దేవుని సేవ చేయుచున్నాము. ఇంకోమాటలో మన జీవితాలు

దేవుని సేవలో వాడబడుచున్నవి. ఈ రీతిగా మనం ఆయనను ఆరాధించుచున్నాము. మనం ఆయనను సేవించకుండా, ఆదివారముననే గాని మరి ఎప్పుడైనగాని ఎట్లు ఆరాధించగలము?

**2. మనము ప్రభువును స్తుతించుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** పౌలు సీలలు చెరసాలలో వేయబడినప్పుడు "మధ్య రాత్రి వేళ పౌలును సీలయు దేవునికి ప్రార్థించుచు కీర్తనలు పాడుచుండిరి; ఖయిదీలు వినుచుండిరి" (అపొ.కా. 16:25). మనము ఆయన మహిమకు కీర్తి కలుగజేయవలెనని దేవుడు క్రీస్తునందు మనలను తన స్వాస్థ్యముగా ఏర్పరచెనని పౌలు ఎఫెసీ 1:12లో చెప్పియున్నాడు. "కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు స్తుతియాగము చేయుదము, అనగా ఆయన నామమును ఒప్పుకొనుచు జిహ్వాఫలము అర్పించుదము" (హెబ్రీ 13:15). "నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నదిగదా! దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోధనలచేత పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును ఘనతయు కలుగుటకు కారణమగును" అని పేతురు చెప్పుచున్నాడు (1 పేతురు 1:7). "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను; ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడనుగ్రహించు సామర్థ్యమును పొంది చేయవలెను. ఇందువలన దేవుడు అన్నిటిలోను యేసుక్రీస్తు ద్వారా మహిమ పరచబడును. యుగయుగములు మహిమయు ప్రభావమును ఆయనకుండును గాక! ఆమేన్! (1పేతురు 4:11).

మనం అన్ని విషయములలోను క్రియలలో గాని, మాటలలోగాని దేవుని మహిమ పరచవలెను. మరి ముఖ్యముగా ప్రభువు దినమందు ఆయనను ఆరాధించుటకు కూడినప్పుడు, ప్రభువును స్తుతించుటకు కూడుకొందుము. వాక్య పఠనము ద్వారా ప్రార్థన, పాటలు, కానుకలు, పాటల ద్వారా మనం ఆయనను కొనియాడుదుము.

**3. మనం ఆయనను ఘనపరచుట ద్వారా ఆయనను ఆరాధింతుము :** యేసు ఇట్లు చెప్పారు – "తండ్రిని ఘనపరచునట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు; కుమారుని ఘనపరచని వాడు తండ్రిని ఘనపరచడు" (యోహాను 5:23). "సకల యుగముల

లోను రాజైయుండి, అక్షయుడును అదృశ్యుడునగు అద్వితీయ దేవునికి ఘనతయు, మహిమయు యుగయుగములు కలుగునుగాక, ఆమేన్!" (1తిమోతి 1:17).

మనలను రక్షించిన వాడు ప్రభువే, దీవించువాడును ఆయనే. శ్రేష్ఠమైన జీవితమును గూర్చి ఆయన మనకు నిరీక్షణ యిచ్చును. గనుక ప్రభువుకే మనము ఘనతనీయాలి.

**4. మనం ఆయనను మహిమపరచుట ద్వారా ప్రభువును ఆరాధింతుము :** మహిమ పరచుట అంటే ఘనపరచుట, కీర్తించుట, కొనియాడుట. ఆరాధన యొక్క అర్థమే యిది. ఇందు విషయమై కొన్ని లేఖనములను గమనించుదము – "మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియైన దేవుని మహిమ పరచు నిమిత్తము, క్రీస్తు యేసు చిత్త ప్రకారము ఒకనితో ఒకడు మనస్సు కలిగిన వారైయుండు నిమిత్తము ఓర్పునకును ఆదరణకును కర్తయగు దేవుడు మీకు అనుగ్రహించునుగాక!" (రోమా 15:6). "మీరు మీ సొత్తు కాదు, విలువపెట్టి కొనబడిన వారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి" (1కొరింథీ 6:20). "ఎవడైనను క్రైస్తవుడైనందుకు బాధ అనుభవించిన యెడల అతడు సిగ్గుపడక ఆ పేరును బట్టియే దేవుని మహిమపరచవలెను" (1పేతురు 4:16).

దేవునివైపే మన జీవితం సూచిస్తుయుండాలి. ఆయనను హెచ్చించాలి, ఘనపరచాలి, ఆయన నామమును హెచ్చిస్తూ మహిమపరచాలి. ఆయనతో పోలిస్తే మనం ఎందుకు పనికిరాము. ప్రతి ఆదివారము సంఘముగా కూడుకొనునప్పుడు మన దృష్టి, మనస్సు అంతా ఆయనపైనే కేంద్రీకృతమైయుండాలి. ఆరాధన అంతటిలోను ఆయనను మహిమపరచాలి.

**5. భయభక్తులు ప్రదర్శించుట ద్వారా మనం ప్రభువును ఆరాధింతుము :** దేవుడు మన సృష్టికర్త, క్రీస్తు మన రక్షకుడు, మనం ఆయనను గౌరవించాలి. ఆయన మాటలకు లోబడాలి. ఆయన యెదుట మనం తగ్గించుకోవాలి. ఆయన యెదుట భయముతో కూడిన భక్తి కలిగియుండాలి. "ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింపతగినది"యని కీర్తనకారుడు ఎప్పుడో చెప్పియున్నాడు. (కీర్తన

111:9). “అందు వలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవ చేయుదము. ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు” (హెబ్రీ 12:28).

మనం దేవుని ప్రేమించి, తగ్గించుకొని, కృతజ్ఞతతో ఆయనకు లోబడినప్పుడే మన హృదయాలను ఆయన యెదుట కుమ్మరించగలము. ఆయనను ఆరాధించి కీర్తించగలము. “మరియు మాట చేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసు ద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి” (కొలస్స 3:17).


కొందరు అలవాటును బట్టియే ఆరాధనకు వెళ్లుదురు. అలవాటు ప్రకారము ఆరాధన క్రియలు చేయుదురు గాని నిజానికి ఆరాధించరు. అట్లు గాక మనం ఆరాధన చేయునప్పుడెల్లా నిష్కపటముగా, మనస్ఫూర్తిగా, శుద్ధ హృదయముతో ఆరాధింతము. గ్రహించుకొని ఆరాధింతము. తద్వారా ఆశీర్వదించబడుదము గాక!

**- జె. సి. ఛోట్**

# ఆరాధనలో యేమేమి చేయాలి?

**(What are the acts of Worship?)**

*- Austin Wiggins*



ఆరాధనను గూర్చి తలంచునప్పుడు కీర్తనలు 95:6ను మనం తప్పక గుర్తు చేసికొంటాము. “ఆయన మన దేవుడు. మనము ఆయన పాలించు ప్రజలము, ఆయన మేపు గొర్రెలము. రండి నమస్కారము చేసి సాగిలపడుదుము. మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము” (95:6–7). మన దేవుడు ఆరాధింప బడగోరుదురు. మన సృష్టికర్తను కొనియాడే రీతిగా మనము సృజింపబడ్డాము. ఆయనపై ఆధారపడు ప్రజలను యెహోవా దేవుడు కోరుచున్నారు. ఆయనే వారి తలంపుల కేంద్రబిందువైయుండవలెను (కీర్తన 29:2). అయితే మానవ చరిత్ర అంతటిలోను అనేకులు ఆయన ప్రణాళిక చొప్పున చేయుటలో విఫలులయ్యారు. అది చాల విచారం. విగ్రహములకు, మానవ కల్పిత దేవుండ్లకు తమ భక్తిపూర్వక భావాలను వెచ్చించుచున్నారు. అది వ్యర్థము. దేవుని తగిన రీతిగా ఆరాధించకపోవుట వలన దుష్పరిమాణములకు నిదర్ధకముగా ఇశ్రాయేలీయుల చరిత్ర యున్నది.

ఆరాధనను గూర్చి చెప్పునప్పుడు యోహాను 4:24ను తరచు చెబుతుయుంటారు. దేవునికి అంగీకార యోగ్యమైన ఆరాధనలో యేమేమి అవుసరమో అది చెప్పుచున్నది. "దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధించవలెను" అని అది చెప్పుచున్నది. మన ఆరాధన మూర్తి దేవుడే (మత్తయి 4:10). దేవునితో మనము సమానులము కాము. ఆయనే మన సృష్టికర్త గనుక ఆయనకు మాత్రమే సమస్త ఘనత, మహిమ, స్తుతులు చెల్లును. వేరొకని లేక వేరొక దానిని ఘనపరచుచు ఆయనకు ఇష్టుడవుగా యుండనేరవు. విభాగింపబడిన భక్తి వ్యర్థము. ఆరాధన ఎంత భౌతికమో అంత మానసికము, ఆత్మ సంబంధము.

అది హృదయములో జరిగించబడేది మాత్రమే కాదు (అపొ.కా. 8:27; మత్తయి 4:33). దేవుని మనము ఒక ప్రత్యేక రీతిగా ఆరాధించాలని ఈ లేఖనము చెప్పుచున్నది. ఆరాధనలో యేమేమి వుండాలో దేవుడే తెలియజెప్పెను. యిది సత్యముతో జరిగించాలి. సత్యము చొప్పుననే ఆరాధన నడిపించబడాలి. మానవ జాతికి ఆయన బయలు పరచిన చిత్తమే ఆయన వాక్యము, అదే సత్యము (యోహాను 17:17), సత్య వాక్య పరిధిలోనే మనము చలించాలి. యిది ఆరాదనలో మాత్రమే కాదు, గాని మన జీవిత కార్యకలాపములయంతటిలోను యిది వర్తించాలి. అనేకులు తమకిష్టము వచ్చినట్లు ఆరాధనను నిర్వచింపజూస్తారు. మరికొందరు బైబిలులో కనబడని క్రియల ప్రకారము ఆరాధింపజూస్తారు. దోష సహితమైన ఆరాధన అంశములను మనం అనేకము చెప్పుకొనవచ్చును. ఉదా: వాద్య సంగీతము; ప్రభురాత్రి భోజనములో మార్పులు, చివరకు ఆరాధన దిన మార్పు వగయిరాలు. ఇట్టివన్నీ దేవునిని గాక తమ్మును తామే సంతోషపరచుకొనుటకు ప్రవేశపెట్టబడినవి.

ఆరాధన విషయంలో దేవుడు హెచ్చరికలనిచ్చారు కూడా. మనకు నేరుగా ఇయ్యబడిన ఆజ్ఞలు, యేసు ప్రభువు యిచ్చిన హెచ్చరికలు, మొదటి శతాబ్దపు అపోస్తలుల యొక్కయు సంఘము యొక్కయు మాదిరి మనకున్నది (అపొ.కా. 2:42-47). క్రొత్త నిబంధనను శ్రద్ధగా చదివిన యెడల ఆరాధనాంశములు అయిదే యున్నట్లు మనము గమనించగలము. అవేవనగా :

**పాటలు పాడుట** : ఆయనకు జిహ్వాఫలముల నర్పించుచు స్తుతియాగము చేయుచు యుందము అని హెబ్రీ 13:15 చెప్పుచున్నది. సంఘమంతా పాటలు పాడుట ఆరాధనలో భాగమైయున్నది. ఆరాధనలో వాద్య సంగీతము చేర్చబడలేదు. ఈలలు వేయుట, చప్పట్లు కొట్టుట, వాద్యములను ఉపయోగించుట సత్యారాధన కాదు. మనము కొన్ని రకములైన పాటలు పాడాలి (ఎఫెసీ 5:19). ఏ పాట అయినా కుదరదు. ఆరాధనలో పాడే పాటలు ఆత్మ సంబంధమగు పాటలైయుండాలి (కొలస్సీ 3:16). ఆరాధనలో పాడే పాటలు వినోదము కొరకును, సరదాగా యుండుట కొరకును ఉల్లాసమును రేకెత్తించుట కొరకును కానే కాదు. ఈ యంశమును అనేకులు మరచియున్నారు.

**ప్రార్థన** : ప్రార్థన విధానము ద్వారా మనము దేవునితో మాటలాడవచ్చును (మత్తయి 6:9). ప్రార్థన యొక్క ప్రాముఖ్యతను బైబిలు తరచు మనకు వివరించుచున్నది. ప్రార్థనలు దేవునికి మాత్రమే చెయ్యవలెను. మరియకు గాని మరెవ్వరికి గాని చేయరాదు. మన ప్రార్థనలు దేవుడు బయల్పరచిన తన చిత్త ప్రకారముండవలెను (1 యోహాను 5:14). దురభిప్రాయముతో, ఇహసంబంధ వాంఛలతో కూడిన విజ్ఞాపన ఆయన సన్నిధికి చేరనే చేరదు. ఆదివారమున సంఘారాధనలో ప్రార్థన చేయువాడు దేవుని బిడ్డయైయుండవలెను. మన ప్రార్థనలు తండ్రియైన దేవునికి సమర్పించవలెను (మత్తయి 6:9). ప్రార్థన చేయువాడు సంఘమంతటికీ వినబడేలాగున ప్రార్థించాలి (1 తిమోతి 2:8). సరిగదా రణగొణ శబ్దములతో భాషకాని భాషతో ఉచ్చరించు పదములు ప్రార్థన కానేరవు. అది అందరికీ వినబడేలాగున, అర్థమయ్యేలాగున వుండాలి. అప్పుడే సంఘమంతయు 'ఆమేన్' అని అనగలరు (1 కొరింథీ 14:14-16).

**కానుకలిచ్చుట** : ప్రతివాడు తాను వర్ధిల్లిన కొలది హృదయపూర్వకముగా కానుకలు ఆదివారమున సమర్పించవలెను. అట్టివాడు మంచి గృహ నిర్వాహకుడై యుండును (1కొరింథీ 4:2). వారు వర్ధిల్లిన నిష్పత్తిలో దేవునికి సమర్పించవలెను. యిది వారములో మొదటి దినమున ఇయ్యవలెను (1 కొరింథీ 16:1-2). అయినను ఒకనికి ఇయ్యవలెనని ఇచ్ఛ కలిగిన యెడల మొదటి దినముననే గాక ఎప్పుడైనా

ఇయ్యవచ్చును. అయితే కానుకలు ఇచ్చుట ఆరాధనలో భాగమని గమనించుకొనవలెను. (గలతీ 6:10; మార్కు 14:7).

**ప్రభురాత్రి భోజనము :** యేసుక్రీస్తు యొక్క బలియాగము ప్రతి క్రైస్తవుని మనస్సులో అనుక్షణము మెదలుచుండవలెను. గనుక ప్రభురాత్రి భోజనము ప్రతి ఆదివారమున ఆరాధనలో ఆచరించవలెను. అది యొక ఆజ్ఞ. దాని విధి విధానములు లేఖనములలో మనకు విశదీకరించబడినవి (మత్తయి 26:26-29). యేసుక్రీస్తు యొక్క శరీరము రక్తము రొట్టె, ద్రాక్షారసములలో సారూప్యముగా ఇయ్యబడినవి. మనము రొట్టెను ఆయన శరీరమునకు జ్ఞాపకముగాను, ద్రాక్షారసమును ఆయన రక్తమునకు జ్ఞాపకార్థముగాను సేవించాలి. దానిని సేవించునప్పుడు క్రీస్తు యొక్క శ్రమలు, బాధలు, రక్త ప్రోక్షణ, బలియాగము గుర్తు చేసికోవాలి. ప్రతి ఆదివారమున ఆరాధనలో భాగముగా ప్రభురాత్రి భోజనము నాచరించాలి (అపొ.కా. 20:7).

**వాక్యోపదేశము :** సంఘము ఆరాధనకు కూడిరాగా దేవుని వాక్యమును ధ్యానించాలి, పఠించాలి. ఆరాధనకు కూడి వచ్చినప్పుడు రాజకీయ అంశములను చర్చించరాదు. ఆర్థిక అంశములు, స్థానిక సమస్యలు గాక ఆరాధనలో దేవుని వాక్యము ఉపదేశించ బడాలి (గలతీ 1:8-9). పరిశుద్ధాత్మ ద్వారా బయలుపరచబడిన లేఖనములలో బయలుపరచబడిన సత్యములను వెలికి తీసి బోధించాలి. రక్షణ మార్గమును ఉపదేశించాలి (2 తిమోతి 3:16-17). ఆదిమ సంఘము అపోస్తలుల బోధయందు ఎడతెగక నిలిచియుండిరి (అపొ.కా. 2:42). ఆదిమ సంఘములో ప్రతి ఆదివారము దేవుని వాక్యము బోధింపబడేది (అపొ.కా. 20:7). అదేమాదిరిని నేడు మనము అనుసరించాలి. స్త్రీలు సంఘములో మౌనముగా యుండాలి (1తిమోతి 2:11-12).

ఆరాధనలో యేమేమి జరిగించాలో తెలిసికొని దేవుని సంతోషపెట్టునట్లు వాటిని చేయుదము. అన్ని విషయములలోను ఆయన అధికారమునకు లోబడి ఆయన చెప్పినట్లు చేయుదము (కొలస్స 3:17).

**- ఆస్టిన్ విగ్గిన్స్**

# ఒకని ఆరాధన తిరస్కరింపబడవచ్చునా?

## (Can One's Worship be Rejected by God?)

***- Johnie Scaggs Jr.***

ఒకడు ఆరాధన చేయగా దేవుడతని ఆరాదనను తిరస్కరించునా? నేను చేయు ఆరాధన దేవునికి అంగీకారమైనదా? దానిని ఆయన స్వీకరించారా, లేదా? నేను తెలిసికొన వచ్చునా? మనము ఆరాధించుచుండగా ఇట్టి ప్రశ్నలు ఉద్భవింపవచ్చును. ఆయన నారాధించునప్పుడు నా జిహ్వాఫలములు ఆయన కిష్టమైనవిగా యుండి నా ఆరాధనను ఆయన స్వీకరించును గాక! (హెబ్రీ 13:15).

కొందరు దేవుని ఆరాధించుటకు ప్రయత్నించగా, దేవుడు సంతోషింపక వారి ఆరాధనను తిరస్కరించిన సందర్భాలను లేఖనములలో మనము కనుగొన వచ్చును. ఉదాహరణకు కయీను యొక్క ఆరాధన దేవునికిష్టమైనది కాలేదు. గనుక దేవుడు వానిని తిరస్కరించారు. “యెహోవా హేబేలును అతని అర్పణను లక్ష్యపెట్టెను. కయీనును అతని యర్పణను ఆయన లక్ష్యపెట్టలేదు” అని మోషే వ్రాసాడు (ఆది. 4:5). ఎందుకు లక్ష్యపెట్టలేదు? అని మనమడుగవచ్చును. వారి ఆరాధనలో యున్న వ్యత్యాస మేమిటి? హేబేలు దేవుడిచ్చిన హెచ్చరికలు మన్నన చేసి ఆయన చెప్పినట్లు చేసాడు. గనుక అతని ఆరాధన అంగీకరింపబడెను. కయీను లక్ష్యపెట్టలేదు గనుక అతని ఆరాధన తిరస్కరింపబడెను. యిది విధితమే.

ఇశ్రాయేలీయులను ఐగుప్తు బానిసత్వమునుండి విడుదల చేయించిన తరువాత వారు ఒక బంగారు దూడను చేసికొని దానిని ఆరాధింప మొదలిడారు. గనుక దేవుడు మోషేతో ఇట్లన్నారు. “కావున నీవు ఊరకుండుము. నా కోపము వారిమీద మండును. నేను వారిని కాల్చివేసి నిన్ను గొప్ప జనముగా చేసెదను” (నిర్గమ. 32:10). తమదైన శైలిలో ఆరాధించుటకు ఇశ్రాయేలీయులు ప్రయత్నించగా వారు దేవుని ఉగ్రతకు పాలైనట్లు మనమెరుగుదుము.

నాదాబు, అబీహు అను యాజకులు తమ యిష్ట ప్రకారము దేవునినారాధింప బూనుకొన్నారు, గాని వారి ఆరాధన తిరస్కరింపబడడమే కాదు, వారు ప్రాణాలు కోల్పోవలసి వచ్చెను. వారు దేవుని ఆజ్ఞను ఉల్లంఘించినందున దేవుని ఉగ్రతకు లోనయ్యిరి. "అహరోను కుమారులైన నాదాబు, అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటి మీద ధూపద్రవ్యము వేసి యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చి వేసెను. వారు యెహోవా సన్నిధిని మృతిబొందిరి" (లేవీ10:1-2).

ప్రవక్తయైన ఆమోసు ద్వారా ఇశ్రాయేలీయులను దేవుడు ఇట్లు హెచ్చరించారు. "సీయోనులో నిర్విచారముగా నున్న వారికి శ్రమ. షోమ్రోను పర్వతముల మీద నిశ్చింతముగా నివసించు వారికి శ్రమ. ఇశ్రాయేలు వారికి విచారణకర్తలై జనములలో ముఖ్య జనమునకు పెద్దలైన వారికి శ్రమ" (ఆమోసు 6:1). ఇశ్రాయేలీయులు దేవుని మందిరమును ఆయన ఆజ్ఞలను ఎట్లు నిర్లక్ష్యము చేసారో, ఆయన ఆరాధనను ఎట్లు కలుషితము చేశారో దానిని ఖండించుచు ఆమోసు ప్రవక్త తన గ్రంథములో పలికాడు. ఆకాలమందు దేవుడు వారిని గూర్చి సంతోషింపలేదు. ఆయన ఆరాదనను కలుషితము చేస్తే మనతో కూడ ఆయన సంతోషింపరు. ఆయన చెప్పినట్లు చేయక తమకిచ్ఛ వచ్చినట్లు ఆరాధించువారిని ఆయన తప్పక తిరస్కరించును.

పరిసయ్యులను యేసుక్రీస్తు వేషధారులని పలికారు. "ఈ ప్రజలు తమ పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది; మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:9).

సమరయస్త్రీతో యేసు మాట్లాడుచు "మీ పితరులు ఈ పర్వతమందు ఆరాధించిరి గాని ఆరాధింపవలసిన స్థలము యెరూషలేములో యున్నదని చెప్పెను (యోహాను 4:20). ఆయన ఇంకా ఆమెతో ఇట్లనెను – "అమ్మా ఒక కాలము వచ్చుచున్నది, ఆ కాలమందు ఈ పర్వతము మీద నైనను యెరూషలేములోనైనను మీరు తండ్రిని ఆరాధింపరు, నా మాట నమ్ముము. మీరు మీకు తెలియని దానిని ఆరాధించువారు,

మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగుచున్నది. అయితే యధార్థముగా ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను తండ్రిని ఆరాధించు కాలము వచ్చుచున్నది. అది ఇప్పుడును వచ్చేయున్నది. తన్ను ఆరాధించువారు అట్టివారే కావలెనని తండ్రి కోరుచున్నారు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించువారు ఆత్మతోను సత్యముతోను ఆరాధింపవలెను" (యోహాను 4:21-24).

యూదులకు వేరుగా తాము (సమరయులు) ఆరాధించుచున్నారని ఆమె చెప్పుట గమనించుము. పాతనిబంధనను చదువుట ద్వారా యూదులు దేవుని యెరూషలేములో ఆరాధింపవలెనని గమనించగలము. అయితే భవిష్యత్తులో యూదులుగాని, మరెవరైనా గాని ఈ పర్వతము మీదనైనను, యెరూషలేములోను గాక, సత్యారాధన చేయువారు ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధింతురు. గనుక దేవునికిష్టపూర్వకముగా ఆరాధించాలంటే ఆయనను మనము ఆత్మతోను సత్యముతోను ఆరాధించాలి. ఈ రెండు విషయములపై ఆధారపడి యుండని ఆరాధన దేవునికి అంగీకార యోగ్యమైనది కాదు. సరియైన మనస్సుతో (హృదయముతో) ఆరాధించుట ఆత్మతో ఆరాధించుట యగును.


దీని సంబంధమైన ఉదాహరణ మనకు 1కొరింథీ 11వ అధ్యాయములో ప్రభురాత్రి భోజనమును గూర్చియున్నది. "కాబట్టి ఎవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు, రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్ను తాను పరీక్షించుకొనవలయును. ఆలాగు చేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు" (1 కొరింథీ 11:27-29).

యోహాను 4:24లోని రెండవ భాగము సత్యమును గూర్చియున్నది. సత్యముతో ఆరాధించుట, ఈ సందర్భములో దేవుని వాక్య ప్రకారము ఆరాధించుటయగును. "సత్యమునందు వారిని ప్రతిష్ఠ చేయుము. నీ వాక్యమే సత్యము" అని యేసు చెప్పారు. (యోహాను 17:17). మరల "మీరు సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము

మిమ్మును స్వతంత్రులనుగా చేయునని” ప్రభువు చెప్పారు (యోహాను 8:32), గనుక సత్యమును మనము తెలిసికొనగలము, గ్రహించగలము. దాని వలన మనము ప్రతిష్ఠ చేయబడ్డాము. దేవుని వాక్యములోనే సత్యమున్నది. ఆరాధన విషయములోనైతే, దేవుడెట్లు ఆరాధించబడాలో బైబిలు మనకు విశదముగా బోధించుచున్నది. 1 కొరింథీ 11,16 అధ్యాయాల్లో ఆరాధనలో మనమేమి చేయాలో సత్య వాక్యము మనకు బోధించుచున్నది. సమస్తము ఆయన అధికారము చొప్పున చేయవలెనని బైబిలు మనకు బోధించుచున్నది. ఆయన యిచ్చిన నమూనాను బట్టి చేయాలి. “మోషే గుడారము అమర్చబోయినప్పుడు, కొండ మీద నీకు చూపబడిన మాదిరి చొప్పున సమస్తమును చేయుటకు జాగ్రత్తపడుము” అని హెచ్చరింపబడ్డాడు (హెబ్రీ 8:5). అతడు నిర్మించిన గుడారము క్రీస్తు సంఘము యొక్క సారూప్యము. అన్ని సంగతులు అతడు తనకనుగ్రహింపబడిన మాదిరి చొప్పున చేయవలసి వస్తే, దానికి భిన్నముగా మనమెట్లు చేయగలము? దేవునినెట్లు ఆరాధించాలో అను విషయంలో మానవుని స్వేచ్ఛకు దానిని దేవుడు ఎన్నడు విడిచిపెట్టలేదు!

అయినను దేవుడు కోరుచున్న రీతిగా మనం ఆరాధింపకపోతే, అట్టి ఆరాధనను దేవుడు తిరస్కరించును. గనుక మన పరలోకపు తండ్రిని ఆయన చెప్పిన విధముగానే ఆరాధించుట అత్యవసరము. ఆయన బయలుపరచిన విధానమునుండి మనము వైదొలగరాదు. ఆయన నారాధించుచుండగా దేవుడు మనలను దీవించునుగాక!

**- జానీ స్కేగ్స్ *Jr.***



# ప్రభురాత్రి భోజనము
## (The Lord's Supper)

***- Shane Fisher***



సంఘము క్రీస్తు అధికారమునకు లోబడియుండవలెనని ఆరాధనలో ఆయన కోరునట్లు చేయవలెనని దేవుడు కోరుచున్నారు. దానిని ఆయన వాక్యములో మనకు బయలుపరచియున్నారు (యోహాను 4:23-24). దేవుని బిడ్డలవలె ప్రతి ఆదివారమున మనము కూడుకొని ప్రభువు రాత్రి భోజనము నాచరించుట ఎంత ఆశీర్వాదకరమో!

**ప్రభురాత్రి భోజనము యొక్క అధికారము :** మనము విశ్వాసముతో నాచరించిన యెడల దేవుని సంతోషపెట్టుదుమని మనమెరుగుదుము (హెబ్రీ 11:6; రోమా 10:17). దేవుడు కోరునదేదో మనం తెలిసికోవాలంటే దానిని ఆయన తన గ్రంథములో బయలు పరచియుండాలి. ఆయన దానిని అట్లు చేసారు (1 కొరింథీ 2:10-12)

**ప్రభు రాత్రి భోజనము యొక్క ఆరంభము :** ప్రభువు రాత్రి భోజనము యొక్క ఆరంభమెట్లున్నది? యేసును ఆయన శిష్యులును ఒక మేడగదిలో పస్కా పండుగను ఒక గురువారం రాత్రి ఆచరించుచుండిరని బైబిలు తెలియజేయుచున్నది. పస్కా నాచరించిన తరువాత యేసు ప్రభురాత్రి భోజనము నారంభించారు (లూకా 22:14–16).

**ప్రభురాత్రి బోజనములో వుండవలసిన పదార్థములు :** అవి రెండు – మొదటిది పులియని రొట్టె. పస్కానాడు పులిపిండి అంతయు ఇంట బయట యుంచవలెను గనుక వారు పులియని రొట్టెను వినియోగించారు (నిర్గమ 12:1–19). అదే రీతిగా ప్రభురాత్రి భోజన సందర్భములో వారు 'పులి"ని వినియోగించియుండరు. మరియు యేసు మోషే ధర్మశాస్త్రమునెన్నడు మీరలేదు (హెబ్రీ 4:15).

రెండవదిగా వారు ద్రాక్షారసమును వాడిరి. పాలస్తీన దేశమంత ద్రాక్ష పండ్ల రసమును తీసే గానుగలుండేవి. ఈ ద్రాక్షపండ్ల రసము యేసు రక్తముకు సాదృశ్యముగా ఈయబడినది (మత్తయి 26:28).

**ప్రభు రాత్రి భోజనము నెప్పుడు ఆచరించాలి? :** యేసు ఈ లోకములో యుండగా ఆయన సమస్తమును బయలు పరచలేదు (మత్తయి 18:18; యోహాను 16:13; 1కొరింథీ 7:12; 14:37). అపొస్తలుల ద్వారా ఆయన సాధించబోయేది ఆయన ఇంకా చాలావున్నవి. అది బయలుపరచలేదు. ఆయన సిలువపై మరణించిన తరువాత ఆయన చిత్తము అమలులోనికి వచ్చును (హెబ్రీ 9:15–17). ఆయన ఈ లోకంలో యుండగా అది ఎప్పుడు ఆచరించబడాలో ఆయన చెప్పకపోయినను, అపోస్తలులు పరిశుద్ధాత్మద్వారా సర్వసత్యములోనికి నడిపించబడిరని ఎరుగుదుము (యోహాను 16:13).

త్రోయలోని సహోదరులును, పౌలును త్రోయలో ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరించుటకు కూడుకొనిరియని తెలిసికొనగలము (అపొ.కా. 20:7). ఆదివారముననే ఎందుకు?

1. అది ప్రభువు సమాధినుండి లేచిన దినము.

2. అది సంఘము ప్రారంభించబడిన దినము (మార్కు 16:1-2; అపో.కా. 2:1-4).

3. అది ప్రభువు దినమని పిలువబడెను (ప్రకటన 1:10).

**ప్రభురాత్రి భోజనములో పరీక్షించుకొనవలెను :** మనము సంఘముగా కలసి ఆరాధించునప్పుడు ఆదివారమున ప్రభురాత్రి భోజనము నాచరింతుము. యోగ్యముగా ఆచరించుచున్నామో లేదో పరీక్షించుకొనవలెనని బైబిలు మనకు ఆజ్ఞాపించుచున్నది (1 కొరింథీ 11:25,26). ప్రభువు యొక్క త్యాగమును జ్ఞాపకముంచుకొనుచు దానిని నాచరించవలెను.

ప్రభువు యొక్క మరణమును స్మరించుచు గతమును ఆలోచించవలెను. ప్రభువు యొక్క ఆగమును అపేక్షించుచు, దానిని నాచరించవలెను. (1 కొరింథీ 11:26). "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్రలోనిది త్రాగునప్పుడెల్లా ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుదురు".

యోగ్యమైన రీతిగా ప్రభువు రాత్రి భోజనమునాచరించవలెను. (1 కొరింథీ 11:27-29). ప్రభువు యొక్క శరీర, రక్తములను జ్ఞాపకము చేసికొనుము. దానిని చేయునప్పుడు యోగ్యముగా ఆరాధింతుము.

**ప్రభురాత్రి భోజనము నెంత తరచుగా ఆచరించాలి? :** దానిని ఎప్పుడు ఆచరించినా పరవాలేదని వాదించేవారు నేడు అనేకులున్నారు. కొన్ని డినామినేషన్ల వారు సంవత్సరానికొకసారి, ఆరు నెలలకొకసారి, మూడు నెలలకొకసారి, నెలకొకసారి ఆచరించేవారున్నారు. దానికి బైబిలు ఆధారము యేమీలేదు. దేవుడేమి చెప్పారు?

సంఘముగా కూడివచ్చే సమయమొకటి యున్నది. క్రైస్తవులు సంఘముగా కూడి వచ్చుటను గూర్చి 1 కొరింథీ 11లో పౌలు చెప్పియున్నాడు. వారు కూడుకొనుట అధికారయుక్తమైనది. పౌలు కొరింథులో యేమి బోధించెనో అంతట అదే బోధించెను (1 కొరింథీ 4:17).

ఇలా కూడి వచ్చుటలో యున్న ప్రయోజనమేమిటి? వారు ప్రభురాత్రి భోజనము నాచరించుటకు కూడి వచ్చిరి (1 కొరింథీ 11:20; అపో.కా. 20:7).

అది ప్రభువు దినము (ఆదివారము) గనుక వారు కూడుకొనుచుండిరి. (ప్రకటన 1:10).

అందువలన అపోస్తలుల తరువాత కూడ సంఘములు ప్రతి ఆదివారమున కూడుకొనుచు ప్రభురాత్రి భోజనమునాచరించుచుండిరి. చరిత్రకారులు కూడ యిదే చెప్పుచున్నారు. అది దైవానుమతి బడసినది.

మనము బైబిలును బట్టి నడుచుకొనగోరిన యెడల ప్రతి ఆదివారము ఆరాధనకు కూడుకొని ప్రభురాత్రి భోజనము నాచరింతుము. అది దైవానుమతి బడసిన విధానము.

**- షేన్ ఫిషర్**

# ఒక మాదిరి ప్రార్థన
## (A Model Prayer)

***- Jim Waldron***



యేసు ప్రభువు యొక్క సువార్త పరిచర్య ఆరంభదినాలలో తన శిష్యులకాయన ఒక మాదిరి ప్రార్థన నేర్పించారు. "కాబట్టి మీరీలాగు ప్రార్థన చేయుడి – పరలోకమందున్న మా తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడును గాక, నీ రాజ్యము వచ్చునుగాక, నీ చిత్తము పరలోకమందు నెరవేరుచున్నట్లు భూమియందును నెరవేరును గాక, మా అనుదినాహారము నేడు మాకు దయచేయుము. మా రుణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా రుణములు క్షమించుము. మమ్మును శోధనలోకి తేక దుష్టునినుండి మమ్మును తప్పించుము" (మత్తయి 6:9–13).

**1. మనము గమనించదగిన విషయములు :** యిది ఒక మాదిరిగా ఇయ్యబడిన ప్రార్థన అని గమనించుము. అది క్రీస్తు యేసు యొక్క మరణ సమాధి, పునరుత్థానములకు ముందు నేర్పించబడిన మాదిరి ప్రార్థన. "కాబట్టి మీరు ఈలాగున ప్రార్థన చేయుడి" యని ఆయన వారిని ముందు హెచ్చరించారు. మాకు ప్రార్థన చేయుట నేర్పుమని శిష్యులాయనను అడిగినప్పుడు "ఆయన మీరు ప్రార్థన చేయు

నప్పుడు" అనే మాటలతో దానిని ప్రారంభించారు (లూకా 11:1-4). ఈ మాదిరి ప్రార్థనలోని మాటలను ఆయన పలుకకముందు మత్తయి 6:7లో "మీరు ప్రార్థన చేయునప్పుడు అన్యజనులవలె వ్యర్థమైన మాటలు వచింపవద్దు. విస్తరించి మాటలాడుట వలన తమ మనవి వినబడునని వారు తలంచుచున్నారు" అని హెచ్చరించారు. గనుక ప్రభువు నేర్పిన ప్రార్థననే వారు వల్లించాలని ఆయన ఉద్దేశ్యము కాదు.

**2. ఈ మాదిరి ప్రార్థన పెంతెకోస్తుకు ముందియ్యబడెనని గమనించుము :** (అపో.కా. 2వ అధ్యాయం చూడుము). అందువలన నీ రాజ్యము వచ్చును గాక యని వారికి చెప్పబడింది. అపో.కా. 2వ అధ్యాయంలో ఆయన రాజ్యమైన సంఘము వచ్చేసింది. యేసుక్రీస్తు పునరుత్థానుడైన మొదటి పెంతెకోస్తునాడు యెరూషలేములో ఆయన రాజ్యమైన సంఘము 3000 మందితో ఆరంభమయ్యింది. (అపొ.కా. 2:33-41). ఆయన రాజ్యము వచ్చేసింది గనుక ఇప్పుడు అది విస్తరించునట్లు మనం ప్రార్థించాలి. యిది జరిగిన కొంతకాలానికి "ఫిలిప్పు దేవుని రాజ్యమును గూర్చియు యేసుక్రీస్తు నామమును గూర్చియు సువార్త ప్రకటించుచుండగా వారతని నమ్మి పురుషులును, స్త్రీలును బాప్తిస్మము పొందిరి" (అపొ.కా. 8:12). యిది సమరయలో జరిగెను. యోహాను ప్రకటన గ్రంథము వ్రాయుసరికి అతడు "యేసును బట్టి కలుగు శ్రమలోను, రాజ్యములోను పాలివాడైయున్నట్లు" చెప్పాడు (ప్రకటన 1:9).

**3. ఆమేన్ అను మాటతో ప్రభువు ఈ ప్రార్థనను ముగించారు :** ఆయన వ్యక్తి గతంగా ఆనాడు వారితో యున్నారు. తరువాత ఆయన పరలోకమునకేగి పోవునప్పుడు "ఆదినమున దేనిని గూర్చియు మీరు నన్ను అడుగరా; మీరు తండ్రిని నా పేరట ఏమి అడిగినను ఆయన మీకు అనుగ్రహించునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నానని" తన శిష్యులకు తెలియజేసెను (యోహాను 16:13). మరల "ఆ దినమున మీరు నా పేరట అడుగుదురు గాని మీ విషయమై నేను తండ్రిని వేడుకొందునని మీతో చెప్పుటలేదు" అని వారితో చెప్పెను. (16:26). గనుక నేడు మన ప్రార్థనలన్నియు తండ్రియైన దేవునికి చేయుచు యేసు క్రీస్తు నామమున అడుగుచున్నాము. ఏలయనగా ఆయన మన మధ్యవర్తియైయున్నారు. "దేవుడొక్కడే,

దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు" (1 తిమోతి 2:5).

యేసుక్రీస్తు మన ప్రధాన యాజకుడు కూడా (హెబ్రీ 8:1). క్రీస్తు రాజ్యమైన సంఘములో ఒక ప్రత్యేక యాజకవర్గమంటూ యేదీ లేదు. ఏలయనగా యేసుక్రీస్తు మనందరిని తనకు యాజకులుగాను చేసికొనియున్నారు (ప్రకటన 1:6). గనుక క్రీస్తు సంఘములో యున్న విశ్వాసులందరు యాజకులే. ఏలయనగా క్రైస్తవులు "పరిశుద్ధ జనమును, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమునై యున్నారు" (1 పేతురు 2:9). మనము రాజులైన యాజక సమూహము గనుక మన మద్యవర్తియైన యేసుక్రీస్తు ద్వారా దేవుని కృపా సింహాసనమును నేరుగా మనము చేరుకోగలము" (హెబ్రీ 4:14).

**యేసు నేర్పిన మాదిరి ప్రార్థనలో పది అంశములున్నాయి :** అవి – తండ్రిని సంబోధించుట, తండ్రి నామమును ఘనపరచుట, రాజ్యము కొరకు ప్రార్థించుట, దేవుని చిత్తము భూలోకమందును నెరవేరునట్లు ప్రార్థించుట, ఆమేన్ అని చెప్పుట. ఈ అంశములను ఇప్పుడు పరిశీలింతము.

**1. తండ్రిని సంబోధించుట :** "పరలోకమందున్న మా తండ్రీ". ఆయన మన తండ్రియైన దేవుడు గనుక మన ప్రార్థనలో ఆయననట్లు సంబోధించాలి (అపో.కా. 4:24). ఆయన మన ఆత్మీయ తండ్రి. మనందరికీ భూసంబంధమైన తండ్రులున్నారు (హెబ్రీ 4:9) గాని సజీవుడైన దేవుడే మన ఆత్మలకు తండ్రియైయున్నారు. అందువలన ఏదో ఒక మనుష్యుడు తండ్రి (ఫాదర్) అనే బిరుదు తగిలించుకొనుట పాపము. "భూమి మీద ఎవనికిని తండ్రియని పేరుపెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి, ఆయన పరలోకమందున్నాడు" అని యేసు బోధించారు (మత్తయి 23:9).

**2. తండ్రి యొక్క నామమును ఘనపరచాలి :** "నీ నామము ఘనపరచబడునుగాక!". అనగా ఆయన నామమును పరిశుద్ధముగా ఎంచాలి. దేవుని సింహాసనము చుట్టుయున్న సెరాపులు "సైన్యములకు అధిపతియైన యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు" అని రాత్రింబగళ్లు ఆయనను కొనియాడు చుండును" (యెషయా 6:3; ప్రకటన 4:8).

**3. రాజ్యము కొరకు ప్రార్థించాలి :** యేసుప్రభువు ఈ మాదిరి ప్రార్థన నేర్పించే సరికి ఆయన రాజ్యము ఇంకా స్థాపించబడియుండలేదు. అయితే ఆయన రాజ్యమైన సంఘముతో బలముతో, పెంతెకోస్తు దినమున యెరూషలేములో స్థాపించబడెను (మార్కు 9:1; అపో.కా. 2:33–41). అది స్థాపించబడియున్నట్లు పరిశుద్ధాత్ముడు కొలస్స 1:13లో మనకు నిర్ధారణ యిచ్చియున్నారు. ఆయన రాజ్యమైన సంఘము వచ్చేసింది, స్థిరపడియున్నది గనుక అది రావాలనిగాక అది భూలోకమంతా విస్తరించాలని మనము నేడు ప్రార్థించాలి (హెబ్రీ 12:28).

**4. పరలోకమందు దేవుని చిత్తము నెరవేరుచున్నట్లు భూమి మీదను నెరవేరాలని మనం ప్రార్థించాలి :** మనము రాజుల కొరకు, అధిపతులకొరకు, ప్రధాన మంత్రుల కొరకు ప్రార్థించాలి. వారు తమ ఏలుబడిని దేవుని చిత్త ప్రకారము చేయాలని ప్రార్థించాలి. (1 తిమోతి 2:2). మన జీవితములలో కూడ ఆయన చిత్తము నెరవేరు నట్లు ప్రార్థించాలి. “నా యిష్టము నెరవేర్చుకొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే నేను వచ్చితినని” యేసు చెప్పెను (యోహాను 6:38).

**5. మా అనుదినాహారము నేడు మాకు దయచేయుమని ప్రార్థించాలి :** ధనము కొరకు కాదు గాని మన దైనందిన అవుసరముల కొరకు ప్రార్థించాలి. జ్ఞానియైన సొలొమోను ఇట్లు ప్రార్థించాడు. “పేదరికమునైనను ఐశ్వర్యమునైనను నాకు దయచేయకుము. తగినంత ఆహారము నాకు అనుగ్రహింపుము. ఎక్కువైన యెడల నేను కడుపునిండిన వాడనై నిన్ను విసర్జించి, యెహోవా యెవడని అందునేమో. లేక బీదనై దొంగిలి నా దేవుని నామమును దూషింతునేమో” (సామెతలు 30:8–9). సంతుష్టిసహితమైన దైవ భక్తి గొప్ప లాభసాధనమైయున్నది. కాగా అన్నవస్త్రములు గలవారమైయుండి వాటితో తృప్తిపొందియుందము (1 తిమోతి 6:6–9).

**6. క్షమాపణ కొరకు ప్రార్థించాలి :** క్షమాపణ కొరకు ప్రార్థించునప్పుడు మనమే క్షమాగుణము కలిగియుండాలి. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును” (1 యోహాను 1:9).

**7. దుష్టుని నుండి విడుదల కొరకు ప్రార్థించాలి :** దేవుడు తన వారిని ప్రేమించి, కటాక్షించును. మన దేవుడు ఎంతో జాలియు కనికరమును గలవాడు (యాకోబు 5:11). గనుక దుష్టుని నుండి ఆయన మనలను రక్షించునట్లు ప్రార్థించవలెను.

**8. దేవుని యొక్క మహిమను ఘనతను ఒప్పుకొనుము :** "రాజ్యము, బలము, మహిమయు నీవైయున్నవి. ఆమేన్" అని యేసు ఆ ప్రార్థనలో నేర్పించారు (మత్తయి 6:13). మరల "క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు, సదాకాలము మహిమ కలుగునుగాక, ఆమేన్" (ఎఫెసీ 3:21; ప్రకటన 4:11).

**9. యేసు నామమున ప్రార్థించాలి :** పైనుదహరించిన రీతిగా మన ప్రార్థనలు యేసు నామమున చేయబడాలి. ఆయన మన ప్రధాన యాజకుడు, మన మధ్యవర్తి. గనుక ఆయన ద్వారా మన ప్రార్థనలు దేవునికి చేయాలి. ఆయన నేర్పినది మాదిరి ప్రార్థన గనుక ఆయన నామమును గూర్చి అక్కడ యేమీ చెప్పబడలేదు.

**10. ఆఖరిగా, ఆమేన్ అని పలకాలి :** ఆమేన్ అనునది హెబ్రీ పదము. అట్లవును గాక యని దాని యర్థము. 1 కొరింథీ 14:16 చదువుము.

**- జిమ్ వాల్డ్రన్**

# నీ వినికిడి ఎట్లున్నది?
## (How is your Hearing?)

***- Chance Hicks***



"కలిగిన వానికి ఇయ్యబడును, లేని వాని యొద్ద నుండి తనకు కలదని అనుకొనినది కూడ తీసివేయబడును గనుక మీరేలాగు వినుచున్నారో చూచుకొనుడి" యని యేసు చెప్పెను (లూకా 8:18).

యేసు ప్రభువు మాటలను మనం వినే అవకాశములు దిగువ రీతిగా యున్నవి.

**కొందరు యేసు మాటలను సంతోషముతో విందురు :** "సామాన్యులు ఆయన మాటలను సంతోషముతో వినుచుండిరి" యని మార్కు వ్రాసాడు (మార్కు 12:37), ఆయన మాటలను సంతోషముతో అంగీకరించువారు వెంటనే స్పందిస్తారు. "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు సంతోషముతో బాప్తిస్మము పొందిరి. ఆదినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి" (అపొ.కా. 2:41).

**కొందరు ఆయన మాటలను ఎడతెగక వినుచూయుంటారు :** "మృతుల పునరుత్థానమును గూర్చి వారు వినినప్పుడు కొందరు అపహాస్యము చేసిరి; మరికొందరు దీనిగూర్చి నీవు చెప్పునది ఇంకొక సారి విందుమని చెప్పిరి. అయితే కొందరు మనుష్యులు అతని హత్తుకొని విశ్వసించిరి" (అపో.కా. 17:32). యేసును గూర్చి వినడానికి ఆసక్తి చూపించు వారు కొందరుంటారు. వారు వినడమే గాక పదే పదే వినుటకు ఆసక్తిచూపుదురు. విధేయత చూపుటకు ఆసక్తి కనుపరచరు. సంపూర్తిగ విశ్వసించరు. వేరే సంగతులవైపు తమ మనస్సుంచుదురు.

**కొందరు వాదించుటకు యేసును గూర్చి విందురు :** యేసు బోధించుచుండగా శాస్త్రులు, పరిసయ్యులు ఆయన మాటలనాలకించుచుండిరి. "శాస్త్రులును, పరిసయ్యులును ఆయన మీద పగబట్టి ఆయన మీద నేరము మోపవలెననియుండి ఆయన నోటినుండి వచ్చు ఏ మాటనైనను పట్టుకొనుటకు పొంచి వెదకుచు చాల సంగతులను గూర్చి ఆయనను మాటలాడింప సాగిరి" (లూకా 11:54).

**కొందరు మంచి మనస్సుతో విందురు :** "మంచి నేలనుండు విత్తనమును పోలిన వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంభించి ఓపికతో ఫలించువారు" (లూకా 8:15).

నీవు యేసు మాటలను ఎట్లు వినుచున్నావు? వాక్యము బోధించబడుచుండగా తర్కించుటకు వినుచున్నావా? లేదా విధేయత చూపుటకు వాయిదా వేయుదువా? లేక మంచి మనస్సుతో వాక్యమునంగీకరించి ఓపికతో ఫలించుదువా?

**- ఛేన్స్ హిక్స్**

# విశ్వాసము
## (Beliefe)

***- Allen Webster***

లేఖనముల ప్రకారము విశ్వాసము అత్యవుసరము. ఈ యంశముపైనే పాత, క్రొత్త నిబంధనలు ఆధారపడియున్నవి. “నీతిమంతుడు విశ్వాసమూలముగా బ్రతుకును (హబక్కూకు 2:4; రోమా 1:17). ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బైబిలు వచనము ఇట్లు చెప్పుచున్నది : “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను” (యోహాను 3:16). పరలోకపు రాజైన యేసే ఇట్లు చెప్పారు : “నేను ఆయనననని మీరు విశ్వసింపని యెడల మీరు మీ పాపములలోనే మరణింతురు” (యోహాను 8:24).

సూక్ష్మంగా చెప్పుకోవాలంటే రక్షించునట్టి విశ్వాసము గలవాడు యేసు ప్రభువునందు విశ్వాసముంచి, ఆయన కోరు దానిని చేయుటకు నమ్ముతాడు. థేయర్ యొక్క గ్రీకు– ఇంగ్లీషు విక్షనరీ విశ్వాసమును ఇట్లు నిర్వచించుచున్నది:

– యేసుక్రీస్తు దేవుని కుమారుడనే ప్రగాఢమైన నమ్మకము.

– ఆయనే ప్రభువని నమ్ముట, ఆయనతో సంధించుట.

– ఆయన ఆజ్ఞలకు లోబడుట.

విశ్వాసములో మూడు అంశములు నిర్లిప్తమైయున్నవి. అది వాస్తవాలను అంగీకరించును, ఆ వాస్తవాలను నమ్మును మరియు వాటి ప్రకారము నడుచుకొనును, మనుష్యుని తత్వమంతయు విశ్వాసములో ఇమిడియున్నది. బైబిలు బోధించు విశ్వాసమును కలిగియుండి క్రైస్తవుడగుటలో మూడు అంశములు నిర్లిప్తమై యున్నవి: అతని వివేచన, భావములు మరియు అతని చిత్తము.

**యేసుప్రభువు దేవుని కుమారుడనే నమ్మికతో రక్షించే విశ్వాసము ప్రారంభమగును:** నజరేయుడైన యేసును గూర్చిన ప్రాథమిక వాస్తవములను ఒకడు రక్షింపబడుటకు తెలిసికోవాలి. రెండువేల సంవత్సరముల క్రితము ఆయన ఈ లోకములో ఉద్భవించారు. ఈ వాస్తవములు క్లిష్టమైనవి కావు, వాటిని గూర్చి సుదీర్ఘమైన పఠన కూడా అక్కరలేదు. మూడు ప్రాథమిక వాస్తవములను గూర్చి మనము నమ్మిక లిగియుండాలి.

**దేవుడు :** దేవుని కుమారుని యందు విశ్వాసముంచాలంటే మొదట మనము దేవునియందు నమ్మిక కలిగియుండాలి. "ఏలయనగా విశ్వాసము లేకుండా ఎవడును దేవునికిష్టుడై యుండుట అసాధ్యము, ఆయన యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను" (హెబ్రీ 11:6). 1) మనము దేవుడున్నాడని నమ్మవలెను. 2) ఆయన ఈవులనిచ్చు వాడని నమ్మవలెను, ఆయనను వెదకు వారి యెడల ఆయన ప్రేమ కలిగియున్నాడని నమ్మవలెను.

**యేసుక్రీస్తు :** ఒకడు యేసుక్రీస్తును గూర్చిన కొన్ని వాస్తవములు తెలిసికొని యుండాలి; ఆయన జననము, జీవితము, బోధలు, అద్భుతములు, ప్రవర్తన, మరణము, సమాధి, పునరుత్థానములను గూర్చిన ప్రాథమిక సత్యములను ఎరిగియుండాలి. బైబిలును చదువుట ద్వారానే, ముఖ్యముగా మత్తయి, మార్కు, లూకా, యోహాను సువార్తలను చదువుట ద్వారా ఈ వాస్తవములు మనము తెలిసికొనగలము (రోమా 10:17). యోహాను ఇట్లు చెప్పుచున్నాడు : "ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు, విశ్వసించని వాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచ లేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు తీర్చబడెను" (యోహాను 3:18; 3:16; 8:24).

**సువార్త :** (1 కొరింథీ 15:1-4) మన ప్రభువు పరలోకమున కారోహణుడు కాకముందు తన అపొస్తలులతో, "మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి; నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును, నమ్మని వానికి శిక్ష విధింప బడును" (మార్కు 16:15,16). ఒకడు తిలిసికొనవలసినదంతా బైబిలులోనేయున్నది.

**రక్షించునట్టి విశ్వాసము రక్షణ కొరకు యేసును నమ్మునట్లు నడిపించును :** రుజువులు లేకుండా నమ్మట కాదు గాని, నిస్సందేహముగా కలిగియుండు నమ్మికయే విశ్వాసమని ఒకాయన చెప్పారు. "విశ్వాసమనగా నిరీక్షింపబడు వాటి యొక్క నిజ స్వరూపమును, అదృశ్యమైనవి యున్నవనుటకు రుజువునైయున్నది" (హెబ్రీ 11:1). రుజువులపై ఆధారపడి ఫలితము దక్కుననే నిర్ధారణయే విశ్వాసము. విశ్వాసము నమ్మకము, ఎరుగుట (2కొరింథీ 5:11).

జ్ఞాన యుక్తమైన విశ్వాసము ఒక్కటే రక్షించదు. కొందరు నజరేయుడైన యేసు జీవించారని, ఆయన దేవుని కుమారుడని అంగీకరిస్తారు గాని ఆయనను గాని ఆయన మాటలను గాని వారు నమ్మరు. దయ్యములు కూడా ఆయనను నమ్మును (యాకోబు 2:19) గాని వాటిని పరలోకములో మనము చూడము. నేను గాంధీని నమ్ముదును గాని గాంధీయుడను కాను. అనగా దీని తేడా యేమిటి? గాంధీయుండెనని నమ్మినా, ఆయనను వెంబడించుటకు నిశ్చయించుకోలేదు. రక్షణ నిమిత్తమై నేను యేసును నమ్ముదును

**రక్షించే విశ్వాసము విధేయతలో పూర్ణమగును :** "వారికి ప్రకటింపబడినట్లు మనకును సువార్త ప్రకటింపబడెను, గాని వారు వినిన వారితో విశ్వాసము గలవారై కలిగి యుండలేదు గనుక విన్న వాక్యము వారికి నిష్ ప్రయోజనమైన దాయెను" అని హెబ్రీ 4:2 చెప్పుచున్నది. విధేయత చూపని విశ్వాసమును బైబిలు ఎన్నడు గుర్తించదు; అట్లే విశ్వాసము లేని విధేయతను కూడ అది ఎన్నడు గుర్తించదు అని ఒక పండితుడు చెప్పాడు.

తన్ను తాను అప్పగించుకొనే విశ్వాసము రక్షించే విశ్వాసము (2కొరింథీ 1:7-10). అగ్రిప్పరాజు నమ్మాడు గాని యేసుకు ఆయన అప్పగించుకోలేదు (అపో.కా. 26:27,28). "అధికారులలో కూడ అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి గాని సమాజములో నుండి వెలివేయబడుదుమేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42-43). వారు రక్షింపబడలేదు (మత్తయి 10:33). "ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే

ప్రయోజనకరమగునని” పౌలు చెప్పాడు (గలతీ 4:6). “క్రియలు లేని విశ్వాసము మృతము” అని యాకోబు చెప్పాడు (యాకోబు 2:26). పాపములో బడి త్రోవ తప్పియున్నప్పుడు మన దారి మనము వెదుకుకొనుట కంటే యేసుక్రీస్తు దారిలోనికి వచ్చుట మంచిది.

**దేవుడు కోరు దానిని చేయువరకు విశ్వాసము ప్రయోజనకారి కాదు,** యాకోబు ఇట్లు చెప్పాడు. “క్రియలు లేకుండా నీ విశ్వాసము నాకు కనపరచుము, నేను నా క్రియల చేత నా విశ్వాసమును నీకు కనపరతును” అని యాకోబు చెప్పాడు (యాకోబు 2:18). విశ్వాసమును గూర్చి కొన్ని సార్లు రెండు అభిప్రాయములు వ్యక్తపరచబడు చున్నవి. ఒకటి – ఒకడు రక్షింపబడుటకు విశ్వాసము అవుసరము, రెండు – ఒకడు విశ్వాసము వలన మాత్రమే రక్షింపబడును.

ఈ రెండు చాలా భిన్నాభిప్రాయములు. మొదటిది లేఖనములను బట్టి యున్నది. విశ్వాస మూలముగా మనము నీతిమంతులమని తీర్చబడుదుము (రోమా 5:1). రెండవది లేఖనములకు భిన్నమైనది. మనము విశ్వాసము ఒక్కదాని వలననే రక్షింప బడము (యాకోబు 2:24).

రక్షించే విశ్వాసములో మన మనస్సు, భావములు, చిత్తములు ఇమిడియున్నవి. వివాహములో పురుషుడు స్త్రీని చూస్తాడు, ఆమెను ఇష్టపడతాడు. ఇద్దరు మనస్సులో ఒకరితో నొకరు జీవితం అంతా గడుపుకోవాలనుకొంటారు. భావపూర్వకంగా ఇద్దరు ఏకమవుతారు గాని ఒకరికొకరము సరిపోతామా? యని మానసికంగా ఆలోచిస్తారు. చివరకు ఇద్దరు ఇష్టపడి పెండ్లి చేసికొంటారు.

విశ్వాసము, నమ్మిక అన్ని విషయాల్లోను అత్యవుసరము. దానిని పోగొట్టుకొనవద్దు.

**- ఎలెల్ వెబ్‌స్టర్**

# క్రొత్త నిబంధన బాప్తిస్మము
## (New Testment Baptism)

***- J.C. Choate***



బాప్తిస్మము బైబిలు అంశమైయున్నది. బైబిలు లేని యెడల బాప్తిస్మమను క్రియను గూర్చి మనకు ఏమియు తెలియకయుందుము. గనుక దేవుడే దానికి కర్తయని భావించవలెను. దానిని తన వాక్యము ద్వారా ఆయన మనకు బయలుపరచ నుద్దేశించెను. అందువలన దాని సత్యమును గ్రహించుటకు మనము ప్రోత్సహించ బడవలెను.

**1. ఒక్కటే బాప్తిస్మము ఉన్నది :** ఎఫెసి 4:5లో పౌలు యిట్లు చెప్పుచున్నాడు. “ప్రభువు ఒక్కడే, విశ్వాసము ఒక్కటే, బాప్తిస్మము ఒక్కటే”. వేరే కొన్ని బాప్తిస్మములుండెను గాని, క్రీ॥శ॥ 61 లేక 65 సంవత్సరము నాటికి ఒక్కటే బాప్తిస్మము ఉండెనని ఆత్మావేశ లేఖకుడు వ్రాసెను. మానవుడు తరువాత కొన్నిటిని కలిపెను గాని యిట్టిది లేఖనములకు కేవలము వ్యతిరేకముగ నున్నది.

**2. బాప్తిస్మము యొక్క అర్థము :** కొలస్స 2:12లో యీలాగున వ్రాయబడెను: "మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడా పాతిపెట్టబడిన వారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడ లేచితిరి". మరల "క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి (రోమా 6:3-4) గనుక బాప్తిస్మము ఒక సమాధి. ఇది చిలకరింపు కుమ్మరింపు అను వాటిని తక్షణమే తొలగించుచున్నది.

**3. బాప్తిస్మము ఒక నీటి సమాధి :** బాప్తిస్మము యొక సమాధి మాత్రమే గాక అది నీటిలో సమాధియని అపో.కా. 8వ అధ్యాయము బోధించుచున్నది. ఐతియోపియా దేశస్థుడైన నపుంసకుడు మార్పు చెందినపుడు "వారు త్రోవలో వెళ్ళుచుండగా నీళ్ళున్న యొక చోటికి వచ్చినపుడు నపుంశకుడు ఇదిగో నీళ్ళు, నాకు బాప్తిస్మమిచ్చుటకు ఆటంకమేమని అడిగి రథము నిలుపుమని ఆజ్ఞాపించెను. ఫిలిప్పు నపుంసకుడు యిద్దరును నీళ్ళలోనికి దిగిరి. అంతట ఫిలిప్పు అతనికి బాప్తిస్మమిచ్చెను. వారు నీళ్ళలో నుండి వెడలి వచ్చినప్పుడు ప్రభువు ఆత్మ ఫిలిప్పును కొనిపోయెను. నపుంసకుడు సంతోషించుచు తన త్రోవను వెళ్ళెను" (అపో.కా. 8:36-39).

**4. బాప్తిస్మము పాపక్షమాపణ కొరకై యున్నది :** "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు" (అపో.కా. 2:38; 22:16ను కూడా చదువుము).

**5. బాప్తిస్మము రక్షించును :** "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మని వానికి శిక్ష విధింపబడును" అని క్రీస్తు చెప్పెను. (మార్కు 16:16). "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము యిప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదు గాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని

విషయము నిర్మలమైన  మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే” (1 పేతురు 3:21). బాప్తిస్మము ఎప్పుడు రక్షించును? ఆయన ఆజ్ఞాపించిన రీతిగా ఎవడు ప్రభువునందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది, ఆయనను ఒప్పుకొని బాప్తిస్మము పొందునో అప్పుడు అది రక్షించును (అపో.కా. 10:48). అప్పుడే గాని అంతకు ముందు కాదు.

**6. బాప్తిస్మము ఒకని క్రీస్తులోనికి తెచ్చును :** “యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు” (గలతీ 3:26,27). రోమా 6:3,4ను కూడా చదువుము.

**7. బాప్తిస్మము ఒకని సంఘములోనికి తెచ్చును :** “ఏలయనగా యూదులమైనను, గ్రీసు దేశస్తులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి” (1 కొరింథీ 12:13). ఆ శరీరమే సంఘము (కొలస్స 1:18; ఎఫెసీ 1:22,23).

**8. బాప్తిస్మము క్రొత్త జన్మను కలిగించును :** “యేసు యిట్లనెను ఒకడు నీటి మూలముగాను, ఆత్మ మూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో చెప్పుచున్నాననెను” (యోహాను 3:5).

9. బాప్తిస్మములో యేసు క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానముల సాదృశ్యము కలదు. రోమా 6వ అధ్యాయము చదువుము.

పైన చెప్పబడిన వాక్యమును బట్టి రక్షింపబడుటకు బాప్తిస్మము చాలా ప్రాముఖ్యమని విపులపరచబడినది. అట్టి వచనములనేకములు యింకను చెప్పుకొనవచ్చును. గాని నీవు దేవుని ఆజ్ఞానుసారముగ బాప్తిస్మము పొందితివా? లేని యెడల నీవు తప్పనిసరిగ పొందవలెను.

**- జె. సి. ఛోట్**

# విశ్వాస వీరుల పట్టిక
## (Heroes of Faith Hall of Fame)

***- Joshua Gootam***



యుగ యుగములలోను దేవుడు మానవుని రక్షించే విధానము ఒక్కటే. ఆయన తన కృపను మానవుని కనుగ్రహించును. విశ్వాసము ద్వారా మానవుడు ఆయన యందు నమ్మికయుంచును మరియు విధేయత ద్వారా అనుగ్రహింపబడిన ఆయన కృపను స్వీకరించును (రోమా 1:5; 16:26). ఆ విధముగా నోవహు విశ్వాసము, విధేయత ద్వారా కృప వలన రక్షింపబడెను.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 11వ అధ్యాయములో అట్టి విశ్వాస వీరుల పట్టిక మనకున్నది. వారెవరనగా :

**హేబెలు** : అతని అర్పణ దేవునికి ప్రీతికరమాయెను (హెబ్రీ 11:4; ఆది. 4:1–16)

**హానోకు** : దేవునితో నడిచెను. (హెబ్రీ 11:5-6; ఆది. 5:22-24)

**నోవహు** : తన కుటుంబమును రక్షించుకొనెను (హెబ్రీ 11:7; ఆది. 6:9-9:17)

**అబ్రాహాము** : విశ్వాసులకు తండ్రి. (హెబ్రీ 11:18-19; ఆది. 11:27-25:11)

**శారా** : యూదులకు తల్లి (హెబ్రీ 11:11-12; ఆది. 12-13 అధ్యా).

**ఇస్సాకు** : తన కుమారులను ఆశీర్వదించెను. (హెబ్రీ 11:20; ఆది. 21-26అధ్యా)

**యాకోబు** : ఇశ్రాయేలీయుల తండ్రి. (హెబ్రీ 11:21; ఆది. 21-28 అధ్యా.)

**యోసేపు** : ఐగుప్తు నుండి నిష్క్రమణను ప్రవచించెను. (హెబ్రీ 11:22; ఆది. 30-50 అధ్యా.)

**మోషే** : ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి విడుదల చేయించెను మరియు వారికి ధర్మశాస్త్రము ననుగ్రహించెను. హెబ్రీ 11:23-29; నిర్గమ. 2-40 అధ్యా.; ద్వితీ. 34వ అధ్యా.)

**యెహోషువా:** కానాను దేశమును జయించెను. (హెబ్రీ 11:30; నిర్గమ. 17:9; యెహోషువ గ్రంథము)

**రాహాబు** : వేగుల వారిని రక్షించెను. (హెబ్రీ 11:32; యెహోషువ 2వ అధ్యా.)

**గిద్యోను** : న్యాయాధిపతి, నాయకుడు (హెబ్రీ 11:32; న్యాయాధి. 6:11-8:23)

**బారాకు** : బలిష్టుడైన నాయకుడు (హెబ్రీ 11:32; న్యాయాధి. 4:6-5:13)

**సంసోను** : నాజీరు చేయబడిన నాయకుడు, బహు బలిష్టుడు (హెబ్రీ 11:32; న్యాయాధి. 13:24-16:31).

**యెఫ్తా** : యుద్ధశాలి; న్యాయాధిపతి (హెబ్రీ 11:32; న్యాయాధి. 11,12 అధ్యా)

**దావీదు** : ఇశ్రాయేలీయుల రాజులందరిలో గొప్పవాడు; దేవునికి అతి ప్రియమైన రాజు (హెబ్రీ 11:32; 1సమూ. 16:1–1 రాజులు 2:1; అపొ.కా. 13:22)

**సమూయేలు** : ప్రవక్త, మొదటి న్యాయాధిపతి (హెబ్రీ 11:32; 1 సమూ. 1:20, 25:1)

**దానియేలు** : సింహముల నోరు మూయించెను (హెబ్రీ 11:33; దాని. 6వ అధ్యా)

**షద్రకు, మేషకు,**
**అబెద్నెగో** : అగ్ని గుండమును జయించారు (హెబ్రీ 11:34; దానియేలు 3వ అధ్యా)

**సారెపతు**
**విధవరాలు** : మృతుడైన తన వానిని తిరిగి పొందెను (హెబ్రీ 11:35; 1 రాజులు 17:17–24)

**యిర్మీయా,**
**జెకర్యా** : నిజదేవుని యందలి విశ్వాసము విషయమై హింసింపబడ్డారు, చంపబడ్డారు (హెబ్రీ 11:35–37; యిర్మీయా 20వ అధ్యా; 2 దినవృ. 24:20–2).

క్రొత్త నిబంధనలో కూడా అనేకులు క్రీస్తు కొరకు హతసాక్షులయ్యారు. అపొస్తులులందరు యోహాను తప్ప మిగతావారందరు హతసాక్షులయ్యారు. వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందినవారైనను మనము లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను” (హెబ్రీ 11:39–40).

**- జాషువా గూటం**

# క్రైస్తవ్యము నీకేమి చేయగలదు?
## (What Christianity can do for you?)

***- J.C. Choate***

ప్రపంచములో క్రైస్తవ్యము చేసినంత మేలును మరొకటి ఏమియును చేయలేదు. దాని నంగీకరించువారు కూడా దాని వలన మార్చబడిరి. మానవుడు ఎంత చెడ్డవాడైనను దాని ప్రభావము వలన అతడు అంత మంచి వాడాయెను. క్రైస్తవ్యము రాని యెడల ఈ లోక సంగతి ఎట్లుండునో ఒక్కసారి ఆలోచించుము. అప్పుడు మనము నిజానికి జీవించుచున్నట్లయిన జీవించుటకిది దౌర్భాగ్యస్థలమై యుండును.

మానవజాతికి అంతటికి క్రైస్తవ్యము ఎంతో చేసినను అది స్వభావికముగా వ్యక్తిగతమైనది. మనము దానినుండి గొప్ప మేలులను పొందవలెనంటే మనము దానిని అంగీకరించుటకు మొదలిడవలసినదే, దానికి కర్తయైన యేసుక్రీస్తు యొక్క బోధలను బట్టి నడుచుచు విధేయత చూపించుట వలన మాత్రమే ఇది జరిగించ బడును. ఇట్లు చేయుట ద్వారా నీతి సూత్రములు మన జీవితమునందు ప్రవేశించును. వాటిని ఫలింపజేయుటకు మనమవకాశం ఇచ్చునంత మట్టుకు మనము దీవింపబడుదుము.

క్రైస్తవ్యము నంగీకరించిన తరువాత చెప్పరానన్ని దీవెనలు, మేళ్ళు కలుగునని కొందరు భావించెదరు. అట్టి వారు ధనవంతుల మగుదుమని వారికున్న సమస్త సమస్యలు ఏమియు చేయనవసరం లేకుండగనే పరిష్కారమవునని భావించెదరు. నిజానికి ఆత్మీయ సంగతులపై ఆసక్తి లేక యిహలోక సంబంధమైన లాభములు నపేక్షించు వారు ఇట్లు ఆలోచించెదరు. వారి కలలు నెరవేరక పోవుటచే త్వరలో నిరాశ చెంది వారు మరొకవైపు అతి సులభముగా మరలుదురు.

క్రైస్తవ్యము సూక్ష్మమైనది. ఎవరు దాని విలువను కనుగొనగలరో అట్టివారి కొరకు అందు అనేక మేలులు కలవు. విశ్వాసము, విధేయత, సేవ, నమ్మకత్వము

అనువాటి రూపమందు దాని మూల్యము కలదు. ఎవరు దానిని హృదయ పూర్వకముగా అంగీకరించిరో, వారనేక రీతులుగ భౌతికముగను ఆధ్యాత్మికముగాను దీవించబడిరి. అట్టిదే నీకును సంభవింపగలదు.

1. గతి పాపముల నుండి రక్షణను క్రైస్తవ్యము నీకు తేగలదు తనకు విధేయులైన వారందరికి క్రీస్తు నిత్య రక్షణకు కారకుడాయెను (హెబ్రీ 5:9). "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును. నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడునని" ఆయన చెప్పెను (మార్కు 16:16). మనుష్యుడు పాపి గనుక క్షమాపణ నొందుట అవసరము. మనుష్యుని అతి ప్రాముఖ్యమైన ఆత్మను కడిగి ఆయన పరిశుద్ధ పరచగలడు (లూకా 19:10; మత్తయి 26:26).

2. దేవుని వాగ్దానము లనేకముల యొద్దకు క్రైస్తవ్యము నిన్ను చేర్చగలదు. పరిశుద్ధాత్మ అను వరము (అపొ.కా. 2:38), ప్రభుని సన్నిధి (మత్తయి 28:20) ప్రార్థన చేయు తరుణము (యోహాను 9:31), నిత్యజీవిత నిరీక్షణయను వాగ్దానము లన్నియు క్రైస్తవుని కీయబడినది.

3. క్రైస్తవ్యము ఆర్థికముగాను, ఆత్మీయముగాను మేలు చేయును. "కాబట్టి మీరు ఆయన రాజ్యమును, నీతిని, మొదట వెదకుడి. అప్పుడవన్నియు మీకనుగ్రహింప బడును" అని క్రీస్తు బోధించెను (మత్తయి 6:33). మనము మొదట దేవుని రాజ్యమును లేదా సంఘమును ఉంచితేనే అవన్నియు మనకు అనుగ్రహింపబడునని గ్రహించుము. క్రైస్తవులు అనేకమారులు వారు యింకా ఎక్కువగా ఎందుకు దీవించబడుట లేదో యని తలంచుచుందురు. అయితే వారి ప్రభువు కొరకు ఎంత తక్కువ చేయుచున్నారో గమనించాలి. మత్తయి 5వ అధ్యాయమును చదవండి.

4. మనము మేలుచేయుటకు క్రైస్తవ్యమవకాశములు నిచ్చును. "ఒకని భారముల నొకడు భరించి ఈలాగున క్రీస్తు నియమమును పూర్తిగా నెరవేర్చుడి" (గలతీ 6:1). కాబట్టి మనకు సమయము దొరికిన కొలది అందరి యెడలను, విశేషముగా విశ్వాస గృహమునకు చేరిన వారి యెడలను మేలు చేయుదము" (గలతీ 6:10).

5. ఎంత ఎక్కువగా మనము యిస్తే అంత ఎక్కువగా మనము పొందుదుమని క్రైస్తవ్యము బోధించుచున్నది. పౌలు కొరింథులో నున్న సహోదరులనిట్లు హెచ్చరించెను. "కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంటకోయును. సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును" (2 కొరింథీ 9:6). "మనుష్యుడు ఏమి విత్తుదుమో ఆ పంటనే కోయుదుము" (గలతీ 6:7) ఏమియు యియ్యనందున అనేకులు ఏమియు పొందరు సరిగదా ఎందుకు పొందుట లేదాయని వారు తలంచెదరు.

6. పుచ్చుకొనుటకంటె యిచ్చుట మేలని క్రైస్తవ్యము బోధించుచున్నది. యేసే దానిని చెప్పెను (అపో.కా. 20:35). "తన ప్రాణమును దక్కించుకొనగోరువాడు దానిని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము తన ప్రాణమును పోగొట్టుకొనువాడు దానిని దక్కించుకొనును" అని ఆయన చెప్పెను (మత్తయి 10:39).

7. ఇహమునుండి పరమునకు పోవు జీవమార్గమును క్రైస్తవ్యము చూపించుచున్నది. "మనుష్యులు మీకేమి చేయవలెనని మీరు కోరుదురో అలాగున మీరును వారికి చేయుడి" యని యేసు బోధించుచున్నారు. (లూకా 6:31). మనుష్యుడు తన శత్రువులను ప్రేమింపవలెననియు, (మత్తయి 5:44), తనవలె తన పొరుగు వారిని ప్రేమింప వలెననియు (మత్తయి 22:39) ఆయన చెప్పుచున్నారు. క్రైస్తవుడు ఈ లోకమును ప్రేమింపక (1 యోహాను 2:15), తనను తాను పవిత్రునిగా నుంచుకొనుచు (మత్తయి 5:8), దేవునికి సజీవయాగముగా అర్పించుకొనవలెను (రోమా 12:1). చివరకు దొరకు ఫలితమేమనగా శాంతి, సంతోషము, నిత్యజీవము నిరీక్షణ గల మంచి జీవితము (కొలస్స 1:5). ఇంతకంటె ఎక్కువ ఏమి కావలెను? గనుక క్రైస్తవ్యము చాలా లాభదాయకమైనది గానీ ఒకడు దానిలో ఏమి వెచ్చించునో దానినే తిరిగి పొందును. నీవు దానికొరకై ఏమియును వెచ్చించుట లేనియెడల దాని నుండి ఏమియును దొరుకునని నీవు కనిపెట్టవద్దు. గాని నిన్ను దేవునికి సమర్పించుకొని దాని సూత్రములను నీ జీవితములో పనిచేయుట కవకాశమిచ్చిన యెడల నీవూహించు దాని కంటె ఎక్కువగా ఆశీర్వదించబడుదువు.

**- జె. సి. ఛోట్**

# ఆత్మానుసారమైన పరుగు పందెము
## (Spiritual Running Race)

***- Kabita Gootam***

అపొస్తలుడైన పౌలు, హెబ్రీ పత్రిక రచయిత, ఆత్మీయ ప్రయాణమును ఒక పందెముగా అభివర్ణిస్తున్నారు. “ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలను ఆవరించియున్నందున మనము కూడ ప్రతి భారమును, సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానమును నిర్లక్ష్యపెట్టి సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు” (హెబ్రీ 12:1–3).

ఈ గ్రంథకర్త హేబెలు నుండి ఈ పుస్తకము 11వ అధ్యాయము వరకు ఉన్న “విశ్వాస వీరుల” పట్టికను ఇచ్చారు. నాలుగు వేల సంవత్సరముల చరిత్రను ఆయన నలుబై వచనాలలో పొందుపరిచారు. ఈ వ్యక్తులు మనకు మాదిరిని ఏర్పరిచారు.

కొరింథులో నున్న సంఘానికి పౌలు ఇట్లు వ్రాస్తున్నాడు. “పందెపు రంగమందు పరుగెత్తు వారందరు పరుగెత్తుదురు గాని యొక్కడే బహుమానము పొందునని మీకు తెలియదా? అటువలె మీరు బహుమానము పొందునట్లుగా పరుగెత్తుడి. మరియు పందెము నందు పోరాడు ప్రతివాడు అన్ని విషయములయందు మితముగా ఉండును. వారు క్షయమగు కిరీటము పొందుటకును, మనమైతే అక్షయమగు కిరీటము పొందుటకును మితముగా ఉన్నాము. కాబట్టి నేను గురిచూడని వానివలె పరుగెత్తువాడను కాను. గాలిని కొట్టినట్టు నేను పోరాడుట లేదు గాని ఒకవేళ ఇతరులకు ప్రకటించిన తరువాత, నేనే భ్రష్టుడనైపోదునేమో అని, నా శరీరమును నలుగగొట్టి దానిని లోబరుచుకొనుచున్నాను (1 కొరింథీ 9:24–27). మన శరీరమును మనము లోబరచుకొనాలి.

అపొస్తలుడైన పౌలు తిమోతికి ఇలా వ్రాస్తున్నాడు : "మరియు జెట్టియైనవాడు పోరాడునప్పుడు నియమ ప్రకారము పోరాడకుంటే వానికి కిరీటము దొరకదు (2తిమోతి 2:5). క్రైస్తవులకున్న నియమ నిబంధనలు మన ప్రభువైన యేసుక్రీస్తు, ఆయన అపొస్తులులు ఇచ్చిన ఆజ్ఞలు (మత్తయి 28:18-20) లేదా క్రొత్తనిబంధనలో వ్రాయబడిన ఆజ్ఞలు. యాకోబు దానిని స్వాతంత్ర్యము నిచ్చు సంపూర్ణమైన నియమము" (Perfect Law of Liberty) అని (యాకోబు 1:25) అంటున్నాడు. పౌలు కొరింధులకు "సంపూర్ణమైన సత్యము" అని అంటున్నాడు. మీరు బాగుగా పరుగెత్తుచుంటిరి, సత్యమునకు విధేయులు కాకుండా మిమ్మును ఎవడు అడ్డగించెను? (గలతీ 5:7) పందెములో నమోదు కావలెనంటే మనము మార్కు 16:16కు విధేయులం కావాలి, మొదటి శతాబ్దపు ఆది క్రైస్తవులు ఏర్పరచిన నియమాలు పాటించాలి. "వీరు అపొస్తలుల బోధయందును సహవాసమునందును రొట్టె విరుచుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). (1 యోహాను 1:7; హెబ్రీ 10:25) రొట్టె విరుచుటయందు (1 కొరింథీ 11:23; అపొ.కా. 20:7) మరియు ప్రార్థన యందు ఎడతెగక యుండిరి. (1 థెస్స 5:17; అపొ.కా. 2:42).

క్రీడాకారుడు తన శరీరం బలంగా ఉండడానికి మంచి ఆహారము తీసుకోవాలి. "నేను జీవాహారమును" అని యేసు ప్రభువు వారితో అన్నారు. "నా యొద్దకు వచ్చువాడు ఏ మాత్రమును ఆకలిగొనడు, నాయందు విశ్వాసముంచు వాడు ఎన్నడును దప్పిగొనడు" (యోహాను 6:35,48). మనుష్యుడు రొట్టె వలన మాత్రము కాదుగాని, దేవుని నోట నుండి వచ్చు ప్రతి మాటవలన జీవించును" అని ఆయన సాతానుతో అన్నారు (మత్తయి 4:4).

క్రమమైన అభ్యాసము ద్వారా క్రీడాకారుడు తనను తాను సమర్థవంతంగా ఉంచుకొనవలెను. "శరీర సంబంధమైన సాధకము కొంచెము మట్టుకే ప్రయోజన కరమవును గాని దైవభక్తి యిప్పటి జీవము విషయములోను రాబోవు జీవము విషయములోను వాగ్దానముతో కూడినదైనందున అది అన్ని విషయములలో ప్రయోజన కరమవును" (1 తిమోతి 4:8).

ప్రతి భారమును, సుళువుగా చిక్కులుపెట్టు పాపమును విడువకుండ ఒక క్రైస్తవుడు ఆత్మీయ పోరాటంలో పరుగెత్తలేడు (హెబ్రీ 12:1).

అపొస్తలుడైన పౌలు సుళువుగా చిక్కులు పెట్టు పాపముల పట్టిని (ఎఫెసి 4:25 నుండి ఇచ్చాడు. 5:7 కూడా) (కొలస్సి 3:5–10; యాకోబు 4:11; 1 యోహాను 1:7). మన ప్రభువైన యేసుక్రీస్తు వలె మన ఆధ్యాత్మిక పందెమును ఓపికతో చేయవలెనని ఈ గ్రంథకర్త క్రైస్తవులను ప్రోత్సహిస్తున్నాడు. "విశ్వాసమునకు కర్తయు, దానిని కొనసాగించువాడైన యేసువైపు చూచుచు, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము. ఆయన తన యెదుట ఉంచబడిన ఆనందము కొరకై అవమానము నిర్లక్ష్యపెట్టి, సిలువను సహించి, దేవుని సింహాసనము యొక్క కుడి పార్శ్వమున ఆసీనుడైయున్నాడు" (హెబ్రీ 12:2; 10:34–36; యాకోబు 5:7; ఫిలిప్పీ 3:20; 2 తిమోతి 3:8).

"నాగటి మీద చెయ్యిపెట్టి వెనుక తట్టు చూచువాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు" (లూకా 9:62) అని యేసుప్రభువు అన్నారు. (హెబ్రీ 10:38).

"సహోదరులారా, నేనిదివరకే పట్టుకొనియున్నానని తలంచుకొనను. అయితే ఒకటి చేయుచున్నాను. వెనుక ఉన్నవి మరచి ముందున్న వాటికొరకై వేగిరపడుచు, క్రీస్తు యేసునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానము పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను" (ఫిలిప్పీ 3:13,14). తన చివరి దినాలలో పౌలు, తిమోతికి ఇలా వ్రాస్తున్నాడు – "మంచి పోరాటము పోరాడితిని, నా పరుగు కడముట్టించితిని, విశ్వాసమును కాపాడుకొంటిని, ఇక మీదట నా కొరకు నీతి కిరీటము ఉంచబడియున్నది. ఆదినమందు నీతిగల న్యాయాధిపతియైన ప్రభువు అది నాకును, నాకు మాత్రమే కాకుండ తన ప్రత్యక్షతను అపేక్షించు వారికందరికిని అనుగ్రహించును". (2తిమోతి 4:7,8).

ప్రతిభారమును సుళువుగా చిక్కులు పెట్టు పాపమును విడిచి పెట్టి మన రక్షకుడు, మన మాదిరి, మన మార్గదర్శకుడునైన యేసు వైపు చూచుచు మన పందెములో పరుగెత్తుదము.

**- కబితా గూటం**

# భూమి మీద ఏడు గొప్ప సంగతులు

## (Seven great things on Earth)

***- Wilkin Tom Oneel***



**నీ ఆత్మ :** ఈ లోకంలో అతి ప్రశస్తమైనది. మానవుని అమర్త్యమైన ఆత్మ దేవుని గొప్ప బహుమానము (ప్రసంగి 12:7; అపొ.కా. 17:28; హెబ్రీ 1:29). అది నిత్యము వుండునది (ప్రకటన 6:9; మత్తయి 10:28). దానికొరకు నీవేమి ఇయ్యగలవు? (మత్తయి 10:28). ఈ లోకము అంతటి కంటె విలువైనది అది. క్రీస్తు దాని కొరకు చనిపోయారు (యాకోబు 1:21; 5:20).

**పాపము :** ఈ లోకములో అది అత్యంత ఘోరమైనది. పాపము అంతా దుష్టత్వమే. దుష్టత్వము అంతా పాపమే. అది దేవుని నుండి మనలను వేరుచేయును (యెషయా 59:1,2; ఆది.కా. 3:1). ఈ లోకములో యున్న దుఃఖానికి, వేదనకు అంతా

మూలము అదే. మరణమునకు మూలకారణం అదియే. నీ పాపము నిన్ను పట్టుకొనును. గనుక జాగ్రత్త. తప్పించుకొనలేవు (సంఖ్యా 32:33).

**సువార్త :** పాపము నుండి రక్షించే దేవుని గొప్ప శక్తి అది (రోమా 1:16). అది రక్షించును, ఉత్తేజపరచును, చక్కగా నడిపించును, నరకమునుండి ఆత్మను రక్షించును (1 కొరింథీ 15:1-4; హెబ్రీ 6:4-6).

**ప్రేమ :** ఈ లోకములో యున్న అత్యంత ప్రభావము గలది. ఈ లోకమును మార్చుగల గొప్ప శక్తి దానికున్నది. మానవుని మార్చి మంచి మనుష్యునిగా చేయునది అదియే. ప్రేమ లేనివాడు పశువే (యోహాను 3:16; 1 కొరింథీ 13:1-13; 1యోహాను 4:8,18; కొలస్స 3:14).

**క్రీస్తు యొక్క రక్తము :** పాపము యొక్క గొప్ప విరుగుడు! క్రీస్తు రక్తము లేకుండా మానవునికి రక్షణ లేదు. మన ఆత్మలకున్న ఘోర వ్యాధిని నయము చేయునట్టిది క్రీస్తు రక్తము మాత్రమే (1 యోహాను 1:7; హెబ్రీ 9:12-14; రోమా 5:8-9).

**ప్రభురాత్రి భోజనము :** ఈ లోకమున కీయబడిన గొప్ప స్మారక చిహ్నము. అది ప్రభువు యొక్క రెండవ రాకడను మొదటి రాకడతో అది కలుపుచున్నది. ప్రతి ఆదివారము ఈ రెంటినీ అది మనతో కలుపుచు జ్ఞాపకము చేయుచున్నది. (మత్తయి 26:26-28; 1 కొరింథీ 10:16; 11:20-34; అపొ.కా. 20:7; హెబ్రీ 10:25).


**క్రీస్తు సంఘము :** ఈ లోకములో యున్న గొప్ప సంస్థ అది. దానిలో సభ్యుడ వగుటయే నీ ముఖ్య ధ్యేయము కావాలి. అది క్రీస్తుచే స్థాపించబడినది. రక్షింపబడిన వారే దానిలోయుంటారు. దానికి బయట యుంటే, నిత్య నాశనమే (మత్తయి 16:16; ఎఫెసీ 5:23-27; అపొ.కా. 20:28).

**- విల్‌కిన్ టామ్ ఓనీల్**

# మానవ శరీర నిర్మాణము
## (Design of the Human Body)

***- Kyle Butt***

మనము నడిపే కార్లు చాలా ఆశ్చర్య వాహనములు. వాటికి రేడియోలు, చీకటిలో నడుపుటకు కాంతివంతమైన లైట్లు, దానిని చలింపజేయుటకు ఇంజన్లు వగయిరా యుంటాయి. అయితే మానవ శరీర నిర్మాణము దగ్గర అవి ఎందుకును పనికిరావు. కొన్నిసార్లు మానవ శరీరము వంద సంవత్సరముల మట్టుకు చలించును. అయితే వంద సంవత్సరముల మట్టుకు పనిచేసే కార్లు ఎక్కడైనా యున్నాయా? కార్లను ఎట్లయితే వాహన ఇంజనీర్లు నిర్మించారో, మానవ శరీరానికి కూడా ఒక నిర్మాణకుడు



వున్నారు. ఆయనే దేవుడు! మన శరీరంలో యున్న ఆశ్చర్యకరమైన కొన్ని అవయవముల నిర్మాణమును ఇప్పుడు తెలిసికొందరము.

**కణము :** మానవ శరీరములో 20 రకముల కంటే ఎక్కువైన కణములున్నవి. ఎర్ర కణములు, తెల్ల కణములు, నరముల కణములు మొదలైనవి ఎన్నో మన శరీరములో యున్నాయి. వాటి మొత్తం అంతా లక్ష కోట్లకు పైగా యుండును. మానవ శరీరములో యున్న కణములన్నీ ఒకదాని ప్రక్కన ఒకటి ఉంచితే అవి భూమిని 200 సార్లు చుట్టు తిరుగునవన్నియుండును. మహా అద్భుత నిర్మాణకుడు ఈ కణములన్నీ సృజించారు. వాటిని మన శరీరంలో ఎక్కడ ఉండాలో అక్కడ వుంచారు.

**చర్మము :** నీ చర్మము ఆశ్చర్యకరమైన అవయవము. అది నిన్ను గాలి నుండి, వర్షము నుండి, క్రిముల నుండి, ఎండ నుండి, చలి నుండి కాపాడును. అయినను దానిలో చిన్న చిన్న సూక్ష్మ రంధ్రములున్నవి. వాటి వలన వేసవిలో నీ శరీరము చల్లగాను, చలికాలములో వేడిగాను యుండును. మానవ శరీరములో యున్న అతిపెద్ద అవయవము అది. ఒక పెద్ద మనిషి చర్మము 20 చతురపు అడుగులుండును మరియు 9 పౌండ్ల బరువుండును. పావులా బిళ్ల వంటి చర్మములో 4 గజముల నరముల కణములు, 25 నరముల చిగుళ్ళు, 100 స్వేద గ్రంథులు వుండును. మరియు 30 లక్షల కణములుండును.

**నాలుక :** మన నాలుకపై రుచి చూచే చిగుళ్ళుండును. నీకేది యిష్టమో (మంచిదో) ఏది యిష్టము కాదో (మంచిది కాదో) ఒక్క ఘడియలో అవి తెలియజేయును. అది ఒక కండరమే అయినను మనం మాటలాడుటకు సహాయం చేయును, ఆహారం, పానీయం మ్రింగుటకు సహాయపడును. నీకిష్టమైన ఆహారమును తినేటప్పుడెల్లా, దాని సృష్టికర్తను స్మరించుకొనుము.

**కన్ను :** నీ కన్ను నిజంగా చాలా ఆశ్చర్యమైనది. ఎంత ఆశ్చర్యమైనదంటే మానవుడు కృత్రిమ నేత్రమును తయారు చేయలేడు. మానవ నేత్రము లక్షా యాభై వేల వర్తమానములను ఒకేసారి అది గ్రహించగలదు, చూడగలదు. మరియు మనకున్న జ్ఞానమంతటిలో నూటికి 80 పాళ్లు నేత్రముల నుండి సేకరించినవే. నీ కన్నులోయున్న ప్రత్యేక కణముల ద్వారా వివిధ రంగులను, వస్తువుల దూరమును

గ్రహించగలదు. ఒక రోజులో నీ కన్ను 10 లక్షల సార్లు కనురెప్పలనాడించును. తద్వారా నీ నేత్రములను పరిశుభ్రముగాయుంచును.

**చెవి :** మానవ శరీరములోయున్న మరియొక అద్భుత అవయవము నీ చెవి. దానిలో మూడు భాగములున్నాయి. బాహ్య చెవి, మధ్య భాగము మరియు అంతరంగ భాగము. నీ రెండు చెవులు అద్భుత శ్రావణ యంత్రములు. అవి బయట నుండి వచ్చే శబ్ద తరంగములను, సెకనుకు 1087 అడుగుల వేగముతో అవి వచ్చినా, ఆ తరంగములు చెవి మధ్య భాగములో యున్న ఒక చిన్న గొట్టము ద్వారా లోపలికి ప్రవేశించును. ఆ గొట్టమంతటిలో శబ్ద తరంగ పొర ద్వారా అవి మెదడుకు చేరుకొనును. శబ్ద తరంగములు ఆ పొరను తాకగా అది చలించును. ఆ శబ్ద తరంగముల అలలు లోపలి భాగములో మూడు చిన్న ఎముకలను తాకగా మనము శబ్దమును విందుము. ఆ శబ్దము పెంచబడి మెదడును తాకును. యిదంతా చాలా సున్నితముగా చేయబడిన అవయవము. దానిని నిర్మించిన వాడు ఆశ్చర్యకరుడైన దేవుడు.

**అస్థిపంజరము :** వయస్సు వచ్చిన మానవుని శరీరములో 206 ఎముకలుండును. పసిపిల్లలకు 350 ఎముకలుంటాయి గాని వయస్సు పెరిగేకొలది అవి మిగతా వాటిలో కలసిపోయి చివరకు 206 ఎముకలుండును. మానవుని అస్థిపంజరము శరీరములోని కండరములకు సపోర్టుగా యుండు ఒక ఎముకల పందిరిగా యుండును. ఎముకలు కండరముల వలన మనము నడుస్తాము, పరుగెడ్తాము, ఆటలాడుతాము, జంప్ చేస్తాము! దాని వలన మన అంతరంగ అవయవములన్నీ కాపాడబడతాయి.

**రక్త ప్రసరణ విధానము :** మన శరీరములోని రక్తప్రసరణ విధానములో గుండె, రక్తనాళములు, శిరలు, ధమనులు యుండి అనేక ప్రాముఖ్య కార్యక్రమములు చేయుచు యుండును. మొదటిగా మనం జీర్ణించుకొనిన ఆహారము రక్త ప్రసరణ ద్వారా శరీరములోని అన్ని భాగములకు అందించబడును. రెండవదిగా ఆహారమును జీర్ణించుటకుగాను అవుసరమైన వేడిని అది కలుగజేయును. మరియు శరీరమందలి వ్యర్థములను అది కొనిపోవును. మనకు తెలియకుండానే ఈ రక్తప్రసరణ క్రియ మన శరీరములో నిరంతరము జరుగుచుయుండును.

**నాడీ విధానము :** మానవ శరీర నాడీ విధానము ఆశ్చర్యకరమైన వార్తావిధానము. ఏదైనా వేడి వస్తువును నీవు తాకినట్లయితే, నీ నాడీ విధానము దాని వేడిని తక్షణమే గ్రహించి నీ చేతిని తొలగించుమని నీకు వర్తమానము పంపును. మన శరీరములో అన్ని అవయవముల పనిని ముఖ్యముగా గుండె, కాలేయము, ఊపిరితిత్తులు, కిడ్నీలు మొదలగు వాటిని అది నియంత్రించును. మరియు మన స్పర్శను, దృష్టిని, వినికిడిని, భావములను రుచిని, వాసనను అది కంట్రోలు చేయును. మరియు మన ఆలోచన విధానమును, నేర్చుకొను విధానమును, జ్ఞాపక శక్తిని, మొదలగు వాటిని అది నియంత్రించును.

**అధునాతన యంత్రము :** మన శరీరమంతటిలోను అనేక ప్రత్యేక అవయవము లున్నాయి. అవన్నీ కలిసే పని చేయును. మనం కోతుల నుండి అవతరించామని అనేకులు చెప్పుటకు ప్రయత్నించుచున్నారు. గాని మన శరీరములకు వాటికి లెక్కలేనన్ని తేడాలున్నాయి. దేవుడు జంతువులకు వేరుగా మానవుని తయారు చేసారు. దేవుని గ్రంథమైన బైబిలు ఇట్లు చెప్పుచున్నది. "దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీని గాను, పురుషుని గాను వారిని సృజించెను" (ఆది.కా. 1:27). ఆయన మానవుని సృజించినప్పుడు అత్యంత అధునాతన వ్యక్తిని సృజించెననుట యధార్ధము కాదా?

**- కైల్ బట్**

# గ్రద్ధ నుండి ఏడు పాఠములు
## (Seven Lessons from the Eagle)

***- Selected***



1. గ్రద్దలు అత్యంత ఉన్నత ఆకాశములో ఒంటరిగా ఎగురుతు వుంటాయి. అవి పిచ్చుకలతో గాని, చిన్న పక్షులతోగాని కలసి ఎగురవు. గ్రద్ద ఎగిరినంతపైగా ఏ పక్షియు ఎగురలేదు. అవి పిచ్చుకల నుండి, కాకుల నుండి దూరముగా వుండును. గ్రద్దలు గ్రద్దలతోనే ఎగురును.

2. గ్రద్దల యొక్క కనుచూపు చాలా తీవ్రమైనది. 5 కిలోమీటర్లపై ఎత్తు నుండి క్రిందనున్న వస్తువులను తీక్షణముగా చూడగలవు. గ్రద్ద తన ఆహారమును పసిగట్టినప్పుడు దాని కనుదృష్టి దానిపై కేంద్రీకరించి దాని భుజించుటకు సంకల్పించును. మధ్యలో ఎన్ని ఆటంకములున్నా గ్రద్ద తన కనుదృష్టిని మాత్రం కోల్పోదు. తన ఆహారమును భక్షించును.

గ్రద్దవలె దూరదృష్టి కలిగి నీ గమ్యముపై దృష్టియుంచుము. నీవు తప్పక జయము నొందుదువు. (ప్రసంగి 12:1-2).

3. గ్రద్దలు చనిపోయిన వాటిని తినవు. అవి స్వచ్ఛమైన (కుళ్లిపోని) వాటినే భుజించును. రాబందులు మృత కలేబరములను తింటాయి గాని గ్రద్దలు తినవు.

4. గ్రద్దలకు తుఫానులంటే చాలా యిష్టము. ఆకాశము మేఘావృతమైనప్పుడు గ్రద్దలకు హుషారు పుట్టును. తుఫాను యొక్క గాలిని వాడుకొంటూ గ్రద్దలు పైపైకి ఎగిరిపోవును. తుఫాను చెలరేగుట మొదలిడినప్పుడు గ్రద్ద ఆ తుఫానుగాలి వేగమును వాడుకొంటూ పైపైకి ఎగిరిపోవును. తద్వారా గ్రద్దలు గాలిలో తేలియాడుచు తమ రెక్కలకు విశ్రాంతినిచ్చును. అయితే అదే సమయములో మిగతా పక్షులన్నియు చెట్ల ఆకుల మీదను వాటి శాఖల మీదను బ్రతుకులాడుచు యుండును.

ఈ జీవిత తుఫానులను వినియోగించుకొంటూ కలిసి పైపైకి చేరుకోగలము. జయశాలులు సవాళ్లను స్వాగతిస్తారు, వాటి వలన అభివృద్ధి చెందుతారు. (సామెతలు 3:6-7).

5. గ్రద్ద నమ్మకమును ముందు పరీక్షిస్తుంది. ఒక మగ గ్రద్ద ఆడు గ్రద్దతో సంపర్కము చేయకముందు ఆ ఆడు గ్రద్ద మగ దానిని పరీక్షిస్తుంది. అది వేగముగా క్రిందికి దిగిపోయి ఒక పుల్లముక్కను నోటితో కరచుకొని పైకెగురుతుంది. అట్లు అది అత్యంత పైకి ఎగిరినప్పుడు అకస్మాత్తుగా తన నోటిలోయున్న పుల్లముక్కను క్రిందికి విడిచిపెడుతుంది. మగ గ్రద్ద ఆ పుల్ల ముక్కను పట్టుకొనడానికి వేగముగా దిగుతుంది. ఆ ముక్క ఎంత వేగముగా పడుచున్న దాని కంటే వేగముగా ఈ మగ గ్రద్ద క్రిందికి దిగి అది క్రింద పడిపోకముందు పట్టుకొని దానిని ఆడు గ్రద్ద దగ్గరకు తెస్తుంది.

అయితే ఆడు గ్రద్ద ఆ పుల్లముక్కను లాగుకొని దానితో ఇంకా పైపైకి ఎగురుతుంది. మగ గ్రద్ద దానిని పట్టుకొనుటకు తరుముతుంది. ఈ ప్రణయ

క్రీడ గంటల తరబడి జరుగుతుంది. పైపైకి ఎగురుతూ ఆ రెండు గ్రద్దలు ఈ క్రీడను కొనసాగిస్తాయి. మగ గ్రద్ద యొక్క శ్రద్దను, ఆసక్తిని గూర్చి ఆడు గ్రద్ద సంతృప్తి జెందిన తరువాతనే మగ గ్రద్ద తనను కూడుటకు ఒప్పుకొంటుంది.

మన వ్యక్తిగత జీవితంలోగాని, వ్యాపార కార్యములలోగాని మన సహచరుల నమ్మకత్వాన్ని పరీక్షించాలి. (1 యోహాను 4:1-2).

6. గ్రుడ్లు పెట్టు సమయం ఆసన్నమయ్యేసరికి మగ గ్రద్ద ఆడు గ్రద్ద రెండు కలసి ఎత్తయిన కొండ చరియను కనుగొని అక్కడ గూడుకడతాయి. మగ గ్రద్ద భూమి క్రిందకు వచ్చి ముండ్ల కంపలను, పుల్ల ముక్కలను ఏరి పైకి తీసికొని పోయి గూడు కట్టును. మరల క్రిందియతీ పోయి ఎండు గడ్డిని తీసుకొని వచ్చి గూడులో పెట్టును. అప్పుడు గూడు మెత్తగా తయారగును. చివరకు దాని వెంట్రుకలను సయితము పీకి గూడు మెత్తగా యుండునట్లు చేయును. అప్పుడు ఆడు గ్రద్ద అందులో గుడ్లు పెట్టును. గ్రద్దల కుటుంబము క్షేమము కొరకు ఆడ, మగ గ్రద్దలు రెండు అత్యంత శ్రద్ద చూపును. ఆడు గ్రద్ద గుడ్లు పెట్టును, వాటికి కాపలా కాయును; మగ గ్రద్ద గూడు కట్టును, ఆహారము కొరకు వేటాడును. గుడ్లు పొదగబడి పిల్లలు వచ్చిన తరువాత, అవి ఎగిరే వయస్సు వచ్చుసరికి తల్లి గ్రద్ద వాటిని గూడులో నుంచి బయటకు త్రోసి వేయును. అయితే పిల్ల గ్రద్దలు భయపడి మరల గూటిలోనే యుండుటకు ప్రయత్నించును. తదుపరి వాటిని త్రోసివేసి గూడులోని మెత్తని పరుపును చెదరగొట్టి క్రిందనున్న ముండ్లు కనబడునట్లు చేయును. పిల్ల గ్రద్దలు గూటిలోనికి దూకినప్పుడు వాటికి ముళ్లు గుచ్చుకొనును. రక్తము కారుచు, అరచుచు పిల్లలు బయటికి దూకును గాని వాటిని ప్రేమించు తలిదండ్రులు ఇట్లు ఎందుకు చేయుచున్నవో ఎరుగవు. అవి కేరింతలు పెట్టుచు గూటిలోనుంచి క్రింద పడిపోవు సమయంలో తండ్రి గ్రద్ద వచ్చి దాని వీపుపైన అవి వ్రాలునట్లు వాటిని పట్టుకొనును. మరల వాటిని కొండచరియకు చేర్చును. అవి ఎగురుట నేర్చుకొనే వరకు యిది కొంత కాలము మట్టుకు జరుగును. (ఎఫెసీ 6:1-4).

గూడు తయారు చేయు పద్ధతిని బట్టి మనం మార్పుల కొరకు సిద్ధపడాలని తెలియజేయుచున్నది. కుటుంబ ఏర్పాటుకు జరుగు సిద్దపాటులో పురుషుడు స్త్రీ కలసి పనిచేసుకోవాలని నేర్చుకొనగలము. ముండ్లు గుచ్చుకొనేటట్లు చేయుటలో ఇప్పుడు సుఖముగానే యున్నా, అంత సుఖముగా లేని సమయం కొరకు సిద్ధపడాలని నేర్చుకోగలరు. జీవితంలో మనం నేర్చుకోవాలి. అనుభవం సంపాదించాలి. జీవితంలో ముండ్లు మనం ఎదగాలని నేర్పుచున్నవి. మన గూడును విడిచి జీవించాలియని నేర్పుచున్నవి. మనకు తెలియకపోవచ్చును గాని భద్రముగా సుఖముగా యున్న జీవితంలో ఎక్కడో ముళ్లు ఉండవచ్చును.

మనలను ప్రేమించు వారు సోమరులవలె మనం ఉండాలని కాంక్షించరు. మనం ఎదిగి అభివృద్ధి చెందాలని వారు కోరుదురు. పైకి వారు కఠినంగా ప్రవర్తించినా వారి తలంపులలో మేలున్నది.

7. గ్రద్ద ముసలిదైపోయినప్పుడు, దాని ఈకలు బలహీనమైపోయినందున ముందున్నంత ఎత్తుకు, వేగముగా ఎగురలేదు. అది బలహీనపడిపోయినప్పుడు కొండలలో దూర ప్రాంతమునకు ఎగిరిపోవును. అక్కడవుంటూ దాని శరీరముపైనున్న ప్రతి ఈకను పీకివేసికొనును. చివరకు అవి సంపూర్తిగా నగ్నముగా తయారగును. బండల మధ్య దాగుకొనిన ఈ స్థలములో మరల తనకు క్రొత్త ఈకలు వచ్చేవరకు అక్కడేవుండును. అప్పుడు బయటికి వచ్చును.

ఆ గ్రద్దవలే నీ జీవితాన్ని నిర్మించుకో, క్రీస్తుతో నిర్మించుకో, నిశ్శబ్దముగా నిర్మించుకొని నిన్ను నీవు బహిరంగపరచుకో.

# దయ్యములు
## (Demons)

***- Joe Gary Williams***



క్రొత్త నిబంధనలోను, ఆకాలమందలి సాహిత్యములోను దయ్యములను గూర్చి చెప్పబడినది. వివిధ మతములలోను, సంస్కృతులలోను దయ్యములను గూర్చిన భావములు వివిధములుగా యుండేవి. వాటికి భయంకరమైన స్వరూపములు ఆపాదించబడినది. మరియు అవి ప్రతిచోట యున్నట్లు జీవించేవారు. అయితే బైబిలు ద్యములను గూర్చి వేరొకముగా చిత్రీకరించుచున్నది. గ్రీకు భ్రాషలో "దయమోనియన్" అను పదమును దుష్టశక్తి, అపవిత్రాత్మ యనే భావమున్నది.

### దయ్యములు యేమిటి?

అవి దూతల సంతానము. ఆదాముకు ముందున్న స్త్రీల సంతానము, పడద్రోయ బడిన దూతలు అని రకరకాల మూఢ నమ్మకాలుండేవి. అవి మృతులైన మనుష్యుల ఆత్మలు అని కొందరు భావిస్తారు. లూకా 8:31ని బట్టి అవి పాతాళము నుండి వచ్చినవని గ్రహించుకొనగలము. పాతాళము (abyss) ను మృతుల లోకమని

పౌలు చెప్పుచున్నాడు (రోమా 10:7). మృతిజెందిన దుర్మార్గుల ఆత్మలు దయ్యములని థేయర్ అనే గ్రీకు భాషా ప్రవీణుడు చెప్పుచున్నాడు.

అవి యేమైనను దేవుడు స్వల్పకాలము మట్టుకు వాటికి కొంత స్వాతంత్ర్యమిచ్చారు. అవి కొందరి శరీరములో ప్రవేశించి నివసించుటకు కూడ వానికి స్వేచ్ఛ ఇయ్యబడినది. తద్వారా యేసుక్రీస్తుకు ఆయన అపొస్తలులకు వాటిపైనున్న అధికారము నిరూపణ అయినది.

## దయ్యముల లక్షణములు

అవి తెలివిగలిగి, మాట్లాడుటకు, రుచించుటకు శక్తిగలవి. అవి కోపమును ద్వేషమును కూడ కలిగియుండెను. అవి పట్టుకొన్న వారికి అవి హాని చేయగలవు. అవి సాతాను యొక్క ఆధీనములో యున్నవి (మార్కు 3:22-23). అవి అబద్ద బోధను చేయించగలవు. (1 తిమోతి 4:1). వాటి నిత్య నాశనమును అవి ఎరిగి యుండెను (మత్తయి 8:29). అవి నమ్మగలవు, వణకగలవు (యాకోబు 2:19). అసాధారణ శక్తిని అవి ప్రదర్శించగలవు (మార్కు 5:4; అపొ.కా. 19:16). యేసు విషయానికి వస్తే ఆయన ఎవరో వాటికి తెలుసు (మార్కు 1:24; అపొ.కా. 19:16). ఆయనవి ఆరాధించాయి (మార్కు 5:6), సర్వోన్నతుని దేవుని కుమారుడని వాటికి తెలుసు; ఆయనను అట్లు సంబోధించాయి (మార్కు 5:7) ఆయనను బ్రతిమలాడు కొన్నాయి (లూకా 8:31), ఆయనచే గద్దింపబడ్డాయి. (మార్కు 1:25), ఆయనచే పారద్రోలబడ్డాయి (లూకా 9:42) మరియు ఆయనను గూర్చి చెప్పకుండా నిషేధించ బడ్డాయి (మార్కు 1:34).

## దయ్యములచే పట్టుకొనబడుట

క్రొత్త నిబంధనలో దయ్యములను గూర్చి 120 సార్ల కంటే ఎక్కువ చెప్పబడినను వాటిలో 26 సందర్భములలో మాత్రమే దయ్యములు పట్టిన సంగతి చెప్పబడినది. దయ్యములకు పురుషుల శరీరములలో యుండుట (మత్తయి 8:28), స్త్రీలలో యుండుట (అపొ.కా. 16:16), పిల్లలను పట్టుకొనియుండుట (మత్తయి 15:22) యిష్టము. ఎక్కువ దయ్యములు ఒకనిలో యుండుట కూడ చూడగలము (మార్కు 5:8-9) అవి పందులలోనికి పోవుటకు యిష్టపడిన సందర్భము కూడా యున్నది

(మార్కు 5:12). అనేకులు దయ్యము పట్టిన వారిని గూర్చి బైబిలు చెప్పుచున్నది (మత్తయి 8:16).

దయ్యములు పట్టినందున వారు ఉగ్రులైయున్నట్లు చదువగలము (మత్తయి 8:28–34). దయ్యము పట్టినందున అంధులైన వారు, మూగబోయిన వారు ఉండిరి (మత్తయి 12:22; 17:14–18). వ్యక్తిగతముగా వారు హాని చేసుకొనేవారు (మార్కు 9:17–18), సోదె చెప్పేవారు (అపొ.కా. 16:16), హాని కలిగించేవారు (అపొ.కా. 19:13–16).

అయితే దయ్యము పట్టుట మానసిక రోగము కాదు. సరికదా దయ్యము పట్టుట వాస్తవము. మానసిక రోగికిని దయ్యము పట్టిన వానికిని వ్యత్యాసము కలదు. యేసు దయ్యములు పట్టిన వారిని చాంద్ర (మానసిక) రోగులను బాగుచేసెను (మత్తయి 4:24)

దయ్యములు వెళ్లగొట్టబడుట గొప్ప వాస్తవము. యేసు అపొస్తలులకిచ్చిన గొప్ప ఆజ్ఞలో వారు ఆయన నామమున "దయ్యములను వెళ్లగొట్టుదురు" అని చెప్పెను. (మార్కు 16:17). పేతురు దయ్యములను వెళ్లగొట్టెను (అపో.కా. 5:16). ఫిలిప్పు దయ్యములను వెళ్లగొట్టెను (అపో.కా. 8:7), పౌలు కూడా దయ్యములను వెళ్లగొట్టెను (అపో.కా. 16:16–18; 19:12). యేసును అపొస్తలులును దయ్యములను వెళ్లగొట్టినప్పుడు అవి వెంటనే వెళ్లగొట్టబడెను. అది అనేక దినములు కొనసాగలేదు. నేడు జరుగుచున్నదంతయు మోసము. అజ్ఞానము. దయ్యములు ఎన్నడు యేసుకు వ్యతిరేకముగా దుర్భాషలాడలేదు. సరిగదా అవి ఆయన మాటలకు లోబడి వెడలిపోయెను.

**ప్రపంచములో నేడు దయ్యములు లేవు.** అద్భుతములు చేయువరము నిలిచి పోయినందున (దయ్యములను వెళ్లగొట్టుట కూడా అందులో భాగమే) (1 కొరింథీ 13:8–10) నేడు ఎవరినీ దయ్యములు పట్టుకొనుట లేదు, పీడించుట లేదు. అదికూడా నిలిచిపోయినవి. ఒకవేళ నేటికీ దయ్యములు పట్టుకొనుటయుంటే, అద్భుతములు చేసే శక్తి కూడా యుండాలి. క్రొత్త నిబంధన లిఖించబడుట సమాప్తి

కాగానే అద్భుత వరములన్నియు నిలిచిపోయాయి. దేవుని సంకల్పములో నేడు వాటికి స్థానము లేదు. దయ్యములచే పీడింపబడు చున్న వారెవరూ ఈనాడు లేరు. దేవుని వాక్యమున్న చోట దయ్యములకు చోటులేదు.

దయ్యములుండుట నిజము. యేసే క్రీస్తని దేవుని కుమారుడని, అపొస్తలులు ఆయన సేవకులని నిర్ధారించుట కొరకు అవి కొంతకాలము (యేసు కాలములో మరీ ఎక్కువ) ఉండెను. యేసుకు ఆయన అపొస్తలులకు వాటిపైయున్న శక్తి నిరూపింపబడెను. “అపవాది మొదటి నుండి పాపము చేయుచున్నాడు. గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి. అపవాది క్రియలను లయము చేయుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను” (1 యోహాను 3:8) దయ్యములు ఇప్పుడు లేవు.

**- జో గేరీ విలియమ్స్**

# డబ్బు లేకుండానే ధనవంతుడవు!

**(Rich without Money)**

***- H to H***



ఈ లోకంలో అత్యంత ధనవంతులైన వారు చాల తక్కువ డబ్బు కలిగి యుందురు (మార్కు 12:41–44; 2కొరింథీ 1:5, 9; ఫిలిప్పీ 2:5–11).

నీకు మంచి పేరున్న యెడల డబ్బు లేకుండానే నీవు ధనవంతుడవు (సామెతలు 22:1)

నీకు మంచి ఆరోగ్యమున్న యెడల, డబ్బు లేకుండానే నీవు ధనవంతుడవు (అపొ.కా. 3:1–10; 3యోహాను 1:2)

నీకు మంచి స్నేహితులున్న యెడల డబ్బులేకుండానే నీవు చాలా ధనవంతుడవు (సామెతలు 18:24; 1సమూ. 23:16; 3యోహాను 1:4).

ఆనందముతో నిండిన గృహము నీకున్న యెడల నీవు డబ్బులేని ధనవంతుడవే (సామెతలు 18:22; 19:14; మత్తయి 19:3-9; ఎఫెసి 5:22-33).

నీ మనస్సాక్షి మంచిదయిన యెడల నీవు డబ్బులేని ధనవంతుడవే (యిర్మియా 7:9; రోమా 14:21-23; 1తిమోతి 4:1-2; హెబ్రీ 13:18).

నీవు క్రొత్తనిబంధన సంఘములో భాగస్థుడవైన యెడల డబ్బులేక పోయినా నీవు ధనవంతుడవే (అపొ.కా. 20:28; ఎఫెసీ 2:8-9).

నీవు నమ్మకమైన క్రైస్తవ జీవితమును జీవించుచున్న యెడల, డబ్బులేక పోయినా నీవు ధనవంతుడవే. (2 కొరింథీ 1:20; ఎఫెసీ 1:3; 2 తిమోతి 2:10; ప్రకటన 2:10)

ఈ లోకములో ధనవంతులైన వారు అత్యంత ధనము కలిగిన వారు కాదు గాని గొప్ప విశ్వాసము కలిగినవారు.

కృతజ్ఞతార్పణములు చెల్లించుచు, ఆయన గుమ్మములలో ప్రవేశించుడి" (కీర్తన 100:4).

***- H to H***

# పరిపూర్ణ హృదయము

## (A Perfect Heart)

***- Roger Wright***



"కాబట్టి ఆయన నియమించిన కట్టడలను అనుసరించి నడుచుకొనుటకును, ఈ దినమందున్నట్లు ఆయన చేసిన నిర్ణయములను చేకొనుటకును మీ హృదయము మీ దేవుడైన యెహోవా విషయమై సర్వసిద్ధముగా యుండుగాక" (1రాజులు 8:61). యెరూషలేము దేవాలయమును ప్రతిష్ట చేయు సమయములో సొలొమోను ఈ మాటలు పలికెను. అక్కడకు ఆరాధించుటకు వచ్చువారి యధార్ధతను బట్టియు, నమ్మకత్వమును బట్టియు ఆ దేవాలయము యొక్క ఆశీర్వాదము ఆధారపడియుండునని జ్ఞానియైన అతడు ఎరిగియుండెను. ప్రజలు పరిపూర్ణ హృదయము కలిగియుండాలని అతడు వారికి తెలియజేసాడు. పరిపూర్ణ హృదయము ఎట్లు కలుగును?

**పరిపూర్ణ హృదయము యధార్థమైనది :** పరిపూర్ణమంటే కించెత్తు కూడా పాపము లేనిదని కొందరు తలస్తారు. మనందరం బలహీనులం పాపులం అని ఎరుగుదుము. మనం అప్పుడప్పుడు తప్పులు చేస్తూయుంటాము గాని మన హృదయం మాత్రం దేవుని సంతోషపరచగోర్తాది. సముద్ర తరంగమువలె మన విశ్వాసము అటు యిటు కొట్టుకొనిపోదు (యాకోబు 1:6) మనందరం నిదానముగా నడువవలెనని హెచ్చరింపబడ్డాము (కీర్తన 5:8).

**పరిపూర్ణ హృదయము పవిత్ర హృదయము :** దేవుడు పరిశుద్ధుడు, నైతికంగా మచ్చలేనివాడు. ఆయన ఎట్లు పరిశుద్ధుడో మనమును అట్లే పరిశుద్ధముగా యుండాలని కోరుచున్నారు. (1పేతురు 1:15-16). మన రక్షకుని ద్వారా మనకు లభించిన పవిత్రతకు దేవునికి స్తుతులు చెల్లించాలి. సొలొమోను నిర్మించిన దేవాలయము ఘనమైనది, మహిమగలది. గాని అది క్రీస్తు నిర్మించిన సంఘము కంటె ఘనమైనది కాదు (1కొరింథీ 3:16,17; 6:19,20)

**పరిపూర్ణ హృదయము పరిపక్వమైనది :** ప్రతి విషయములోను పరిపూర్ణముగా ఎదుగవలెనని మనకు తెలియజేయబడినది. పసి పిల్లల స్వార్ధ పరత్వమును ప్రదర్శింప కూడదు. సొలొమోను బాల్య దశలోనే భక్తితో ప్రారంభించాడు. దేవుడు తనని అమిత జ్ఞానిగా ఆశీర్వదించారు. అయితే కాలము గడుచుకొలది అతడు స్వార్ధపరుడై, గర్విష్టుడై, బహు భార్యలోలుడై విగ్రహారాధనవైపు మళ్లించబడ్డాడు. అట్లుగాక మనకు వయస్సు పెరిగేకొలదీ దేవునికి మరింత సన్నిహితముగా దగ్గరవ్వాలి. ఆయన నుండి తొలగిపోకూడదు.

పరిపూర్ణ హృదయము కలిగియుండునట్లు దేవా మాకు నీ కృప అనుగ్రహించుము. యధార్ధ హృదయము, పవిత్ర హృదయము, దైవ సేవకై పరిపక్వమైన హృదయము దేవుడు మనకు దయచేయును గాక. జీవితాంతము వరకు ఆయనకు సేవ చేస్తూ యుందుముగాక! దేవుని బిడ్డయైన ప్రతివాడు ఇట్టి హృదయమును కలిగియుండాలి.

**- రోజర్ రైట్**

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m.
NIREEKSHANA Channel every Tuesday 3:00 p.m.
and every Wednesday at 7:30 a.m.
Aradhana Channel every Saturday 6:30 a.m.
Kanthi Channel : Everyday at 6:30 a.m. & 3:30 p.m.
Youtube & Facebook : 24 hrs. daily
click on : Satyavani Church of Christ
Speakers : Ricky, Ronnie & Joshua Gootam

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7:30 p.m.
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam : Jai Hind Channel Saturday 6.00-6:30 a.m.
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6:45 - 7:00 p.m.
Holy Cross T.V. Sunday 6.30 - 6.45 a.m. (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m. (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley
Nambikkal T.V. Tuesday 6:30 - 7.00 a.m, Friday 7.30 - 8 a.m.
Speaker : Rajanayagam
Nambikkal T.V. Saturday 8.00 - 8:30 p.m.
Joy TV Wednesday 6:00 - 6.30 p.m.
Heaven TV Sunday 6:30 - 7:00 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PROGRAMS FROM SRI LANKA RADIO**
**Sunday to Wednesday 5.30 - 5.45 p.m.**
**Speakers : Douglas & P.R. Swamy**
**Saturday 5.30 - 5.45 p.m., Speakers : Arjunan**

Please write to these addresses for
Bible correspondence courses, Magazines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**

Sharon KKD